

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

"ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని ఎన్జీటీ తీర్పు ఇచ్చింది. ఎన్జీటీ ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అనధికారికంగా 500కుపైగా ఇసుక రీచ్లలో దోపిడీ చేశారు. ఇసుకను నల్లబజారులో అధిక రేటుకు అమ్ముకుంటున్నారు. ఇసుక మాఫియాకు, మోసాలకు ఎందరో బలయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రేమరాజ్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎన్జీటీకి వెళ్లిన వారి ఆస్తులపై దాడులు, తప్పుడు కేసులు పెట్టారు" - నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2595.8 కి.మీ.**

25-8-2023 నడిచిన దూరం: **20 కి.మీ.**

# ఇసుకలో రూ.40వేల కోట్ల భారీ దోపిడీ

- పేదల నోట్లో జగన్ బృందం మట్టి కొట్టిందని చంద్రబాబు ఆగ్రహం
- వంచనకు గురైన 40 లక్షల నిర్మాణ రంగ కార్మికులు, 125 వృత్తుల వారు
- నాడు ఉచిత ఇసుక విధానం ... నేడు దోపిడీ విధానం
- జగన్ కు ఆహారం ఇసుక, ఇతర ఖనిజాలు... నీరుగా మద్యం
- మోసపు బిల్లులతో మోసగాళ్ల దోపిడీ
- కోర్టు తీర్పులను సైతం ధిక్కరించి విచ్చలవిడి దోపిడీ
- దోపిడీకి సంబంధించి పది ప్రశ్నలకు 48 గంటల్లో సమాధానం చెప్పాలి
- ఇసుక దోపిడీని కళ్లకు కట్టినట్టు వివరించిన చంద్రబాబు

2,4




### ప్రజల రక్తంతాగే జగన్‌కు

# పేదల ఆకలి విలువ తెలియదు



నూజివీడులో హుషారుగా సాగుతున్న యువగళం

ప్రాసెసింగ్ యూనిట్లతో మామిడిరైతులను ఆదుకుంటాం 6

నూజివీడు: ఇది నూజివీడులోని అన్న క్యాంటీన్. తాను పేదలపక్షమనే చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్లను రద్దుచేసి వారి నోళ్లు కొట్టాడు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి లక్షలాది పేదల ఆకలి తీర్చాం. అధికారంతో పాటు పదిమందికి సాయపడే గుణం కూడా ఉన్నవాడే నిజమైన పాలకుడవుతాడు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ద్వారా లక్షలకోట్లు పోగేసుకుంటున్న జగన్ కు ఆకలిగొన్న అభాగ్యులకు పట్టెడన్నం పెట్టడానికి మాత్రం మనసు రావడం లేదు. ధనదాహంతో ప్రజల రక్తం తాగుతున్న ఫ్యాక్షనిస్టు ముఖ్యమంత్రి జగనాసురుడికి అన్నార్తుల ఆకలి విలువ ఎలా తెలుస్తుందని యువనేత లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.


**లోపలి పేజీల్లో..**

ఏమిటీ జగన్ పైశాచికత్వం: చంద్రబాబు 4

తెదేపా నాయకులపై తప్పుడు కేసులపై తీవ్ర ఆగ్రహం 5

నూజివీడులో యువగళం యాత్రను అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు 5

ఢిల్లీ లిక్కర్ స్కామ్ నిందితుడికి టీటీడీ బోర్డు సభ్యత్వం! 8

మణిపూర్ అల్లర్ల కేసులో విచారణ అస్సాం హైకోర్టుకు బదిలీ 14

మోదీకి గ్రీస్ అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం 15


# తెదేపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేడే!

- రానున్న ఎన్నికలకు ప్రచార వ్యూహం రూపకల్పన
- పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగే కార్యక్రమం
- 1 నుంచి 45 రోజులపాటు ఉధృత ప్రచారం

తెలుగుదేశం పార్టీ

**అమరావతి:** రానున్న శాసనసభ ఎన్నికలకు సమాయత్తమయ్యే విషయంలో ప్రతిపక్ష టీడీపీ దూకుడు పెంచుతోంది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు ధీటైన వ్యూహ రచనలో నిమగ్నమయింది. అధినేత చంద్రబాబు సహా పార్టీ నేతలందరూ విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తోంది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 45 రోజుల పాటు రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ నేతలు సందర్శించేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ 45 రోజులపాటు 8

# ఇసుకలో రూ.40వేల కోట్ల భారీ దోపిడీ

**అమరావతి (చైతన్యరథం):** లక్షలాది కార్మికులకు జీవనోపాధి కల్పిస్తూ, ఆర్థిక వ్యవస్థకు ఊతాన్నిచ్చే నిర్మాణ రంగానికి కీలకమైన ఇసుక తవ్వకాల్లో భారీ దోపిడీకి పాల్పడి పేదోళ్ల నోట్లో జగన్ బృందం మట్టి కొట్టిం దని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆవేదన, ఆగ్రహాలు వ్యక్తం చేశారు.

ఇసుక సహజ సంపదని దానివల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయని వివరిస్తూ, 40 లక్షల మంది నిర్మాణ రంగ కార్మికులకు, 125 ఇతర వృత్తులవారి జీవనోపాధికి అందుబాటులో ఇసుక లభించడం ముఖ్యమని చంద్రబాబు అన్నారు. దీంతో పాటు భూగర్భ జలాలవృద్ధి, పర్యావరణ సమతుల్యత, నదీజలాల పరిరక్షణ, మంచినీటి వనరుల సంరక్షణలకు కూడా ఇసుక దోహదం చేస్తుందని తెలిపారు.

అట్టి సహజ సంపదను జగన్ బృందం అన్ని నియమాలు, కోర్టు తీర్పులను కూడా యథేచ్ఛ గా ఉల్లంఘించి దోపిడీ చేస్తోందని... దీన్ని ప్రజలు ప్రశ్నించి అడ్డుకోవాలని ఆయన సూచించా రు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 500లకు పైగా ఇసుక రీచ్ లలో జగన్ బృందం చేస్తున్న దోపిడీని నిన్న తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కళ్లకు కట్టినట్టు ఫోటోల సాయంతో చంద్రబాబు నాయుడు వివరించారు.




## సహజ సంపద ఆహారంగా... మద్యం తాగునీటిగా

దోపిడీయే ఏకైక లక్ష్యంగా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వికృత వైఖరిని, దానికి ప్రతీకలైన జగన్ రెడ్డి ఆరు లక్ష్యాలను చంద్రబాబు వివరించారు :




## నాడు ఉచిత విధానం...నేడు దోపిడీ విధానం

టీడీపీ హయాంలో ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి, నిర్మాణ రంగం ఊపందుకోవాలన్న సదుద్దేశంతోనే దాన్ని సమర్థవంతంగా అమలుచేశామన్నారు. దానివల్ల లక్షలాది మందికి ఉపాధి కలిగింది. ఇసుక రీచ్ ల నిర్వహణను డ్వాక్రాసంఘాలకు అప్పగించి, సాధారణప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా చేశామన్నారు. అంత చేస్తే ఇసుక దోపిడీ జరుగుతోందని అప్పుడు దుష్ప్రచారం చేశారని, తన పరిధిలో లేని ఇసుక రీచ్ కు వెళ్లిన ఎమ్మార్వో వనజాక్షిని ఏదో అన్నారని, టీడీపీవాళ్లు దాడిచేశారని ఐదేళ్లపాటు దుష్ప్రచారం చేశాడన్నారు.

ప్రతిపక్షంలో తానే ఇసుకను నేరుగా డోర్ డెలివరీ చేస్తానని హామీ ఇచ్చిన పెద్దమనిషి, విజయవంతంగా ఈ నాలుగేళ్లలో ఎక్కడా, ఎవరికీ దొరక్కుండా ఇసుకను దోచేస్తున్నాడని చంద్రబాబు చెప్పారు.

ప్రమాణ స్వీకారం రోజునే టీడీపీ అమలుచేసిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేయడంతో 40లక్షల కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని, పనిలేక కుటుంబ పోషణ భారమై 130 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఇసుక మాఫియా దోపిడీ నిర్వాకంతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయిందని, ఆ దుర్ఘటనలో 48 మంది చనిపోయారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆ ప్రాంతంలో మేటవేసిన ఇసుకను తొలగించలేదని, మృతుల కుటుంబాలకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. అదే విధంగా గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్ కూడా కొట్టుకుపోయిందని, ఇసుక మాఫియాపై ప్రేమతో ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టుల్ని కూడా జగన్ రెడ్డి విధ్వంసం చేశాడన్నారు.

## జగన్ అనకొండ - ఇసుక కొండలు







ఇటీవలే సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరుతో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్ని పరిశీలించానన్న చంద్రబాబు, ఎక్కడచూసినా ప్రాజెక్టుల గేట్ల నిర్వహణను పట్టించుకోకుండా, కనీసం గ్రీజు కూడా పెట్టకుండా ఇష్టానుసారం ఇసుక తవ్వకాలు జరుపుతున్నారన్నారు. జొన్నవాడ ఇసుక రీచ్ పరిశీలించినప్పుడు, అక్కడ కొండల్ని తలపించేలా ఇసుక కుప్పలు కనిపించాయన్నారు. కరుడుగట్టిన నేరస్తుడు ప్రణాళికబద్ధంగా ఏ విధంగా నేరాలు చేస్తాడో చెప్పడానికి ఇలాంటివెన్నో ఉదాహరణలున్నాయన్నారు.

దోపిడీకోసం విధానాలు మార్చి, ఇసుకపై తొలుత ఒక పాలసీ ప్రకటించి, ఏపీ.ఎం.డీ.సీ ద్వారా ఇసుక అమ్మకాలు సాగిస్తామని చెప్పాడని, వెంటనే మాట మార్చి రెండో పాలసీ ప్రకటించి జేపీ పవర్ వెంచర్స్ అనే బినామీ సంస్థతో 03-05-2021న ఒప్పందం చేసుకొని ఇసుక రీచ్ ల నిర్వహణను దానికి అప్పగించాడన్నారు . ఆ సంస్థ దివాళా దిశలో ఉందని సదరు సంస్థకు ఇంతకుముందు ఇసుక తవ్వకాలు, రీచ్ ల నిర్వహణలో ఎలాంటి అనుభవం లేదని, మొత్తం రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసి, అ సంస్థకు అప్పగించి, టన్ను ఇసుకధర రూ.475గా నిర్ణయించి, దానిలో రూ.375 లు ప్రభుత్వానికి, రూ.100లు జేపీ వెంచర్స్ సంస్థకు అని చెప్పారన్నారు. పత్రికల్లో పెద్దపెద్ద అక్షరాలతో ప్రకటనలు ఇచ్చి, తానొక్కడే ఇసుకను పరిరక్షిస్తున్నానని, గతంలో ఉన్నవాళ్లు తినేశారని ఇష్టమొచ్చినట్టు దుష్ప్రచారం చేశాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇసుక రీచ్‌లను జేపీ పవర్ వెంచర్స్‌కు అప్పగిస్తే, ఆ సంస్థ ఇసుక తవ్వకం.. అమ్మకం.. రవాణా వ్యవహారాలను టర్న్ కీ అనే మరోసంస్థకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చిందని, రెండు సంస్థలకు మధ్య వాటాల్లో తేడాలు రావడంతో జూలై 2022 నుంచి టర్న్ కీ సంస్థ పక్కకు తప్పుకుందని, 2022 ఆగస్ట్ నుంచి ఎక్కడికక్కడే వైసీపీనేతలే ఇసుకదందా, దోపిడీలో మునిగితేలుతున్నారని, జిల్లాలవారీగా టార్గెట్లు పెట్టి మరీ దోచేస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

## నిబంధనల దారుణ ఉల్లంఘన

నిబంధనలు మొత్తం గాలికి వదిలేసి, పర్యావరణానికి తూట్లుపొడిచేలా యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు కొనసాగిస్తున్నారని, ఇసుక రీచ్ లలో 1 మీటర్ లోతు కంటే ఎక్కువ తవ్వకూడదు.. నీటిలోపల ఇసుక తవ్వకాలు చేపట్టకూడదు.. అనుమతులకు మించి సరిహద్దులు మీరి తవ్వకాలు జరపరాదు.. నదీగర్భంలో భారీ యంత్రాలను తవ్వకాలకోసం ఉపయోగించరాదు.. నదీ ప్రవాహాలకు అడ్డుగా రోడ్లు, ఇతర నిర్మాణాలు చేపట్టరాదు... వర్షాకాల సమయంలో నదిలో తవ్వకాలు జరప కూడదు అనే నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కి, అడ్డగోలుగా అడ్డూ అదుపులేకుండా రీచ్ లలో తవ్వకాలు జరిపి కోట్ల టన్నులు తవ్వేశారన్నారు.

ఈ నిబంధనలన్నీ కొత్తగా వచ్చినవి కావని, ఎప్పటినుంచో అన్ని ప్రభుత్వాలు అమలు చేశాయని, ఈ ప్రభుత్వం మాత్రం దోపిడీయే పరమావధిగా నిబంధనలు ఉల్లంఘించిందన్నారు. అలానే ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) ఆదేశాలను కూడా బేఖాతరు చేసిందన్నారు.

## కోర్టు తీర్పులు సైతం ధిక్కారం

జేపీ వెంచర్స్ సంస్థతో 03-05-2021న చేసుకున్నఒప్పందం, 02-05-2023న ముగిస్తే, అంతకుముందే అక్రమ ఇసుక తవ్వకాలు వెంటనే నిలిపేయాలని 23-03-2023న ఎన్జీటీ ఆదేశించిందని, పర్యావరణానికి ముప్పువాటిల్లేలా కొనసాగిస్తున్న ఇసుక తవ్వకాలు మొత్తం ఆపాల్సిందే అని చాలా స్పష్టంగా చెప్పిందని చంద్రబాబు వివరించారు. 400 రీచుల్లో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని రీచ్ కు రూ.కోటి చొప్పున రూ.400కోట్లను నదీగర్భం అభివృద్ధికి వినియోగించాలని కూడా ఎన్జీటీ ఆదేశించిందన్నారు. విధించిన జరిమానాలో తక్షణమే రూ.18కోట్లు చెల్లించాలన్న ఆదేశాలతోపాటు ఎన్జీటీ తీర్పు ఆధారంగా ప్రభుత్వం ఇచ్చిన అన్ని అనుమతులు రద్దు అయ్యాయన్నారు. 24-04-2023న స్టేట్ లెవల్ ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అథారిటీ ( ఎస్.ఈ.ఐ.ఏ.ఏ) కూడా తక్షణమే ఇసుక తవ్వకాలు ఆపాలని, యంత్రాలతో తవ్వకాలు జరపవద్దని ఆదేశించినట్టు చంద్రబాబు చెప్పారు. ఎన్జీటీ ఆదేశాలపై జగన్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందని, సుప్రీంకోర్టు స్టే విధించడానికి నిరాకరించి, తవ్వకాలపై ఎన్జీటీ ఇచ్చిన నిషేధాన్ని సమర్థిస్తూ 14-07-2023న తీర్పు ఇచ్చిందన్నారు. ఆ తీర్పుని కూడా వక్రీకరించి, సుప్రీం తీర్పు కేవలం చిత్తూరు జిల్లాకే పరిమితమని రాష్ట్రంలో తవ్వకాలు జరపొచ్చని ప్రచారం చేసి, మళ్లీ ఇష్టానుసారం ఇసుక తవ్వకాలు ప్రారంభించారన్నారు.

దానిపై కొందరు మరలా ఎన్జీటీలో ఫిర్యాదుచేస్తే, ప్రభుత్వ వక్రీకరణపై ఎన్జీటీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేసి,, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక తవ్వకాలు నిషేధిస్తున్నట్టు మరోసారి 02-08-2023న విస్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఎన్జీటీ ఆదేశాలపై మరలా సుప్రీంకోర్టుకు వెళ్లారని, దానికి సంబంధించిన తీర్పు నేడు రానుందన్నారు.. ఈ విధంగా కరుడుగట్టిన నేరస్తుడు, ఉగ్రవాది మాదిరి దోపిడీకోసం ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ ఈ ముఖ్యమంత్రి చేశాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు.

## నాలుగున్నరేళ్లలో రూ.40వేలకోట్ల ఇసుక దోపిడీ

నాలుగున్నరేళ్లలో 40వేలకోట్ల రూపాయల ఇసుక దోపిడీ జగన్ బృందం చేసిందని, ఏడాదికి 2 కోట్ల టన్నుల ఇసుకతవ్వకాలకు అనుమతించిన ఈ ప్రభుత్వం, యథేచ్ఛ గా రీచ్ లలో దోపిడీ చేసిందన్నారు. అధికారికంగా 110, అనధికారికంగా 500కు పైగా రీచ్ లలో ఇసుక దోపిడీ జరిగిందన్నారు. ఇప్పటివరకు మొత్తం 40 కోట్ల టన్నులు తవ్వేశారని, టన్నుకి రూ.1000 చొప్పున 40 వేల కోట్ల దోపిడీ జరిగిందని, అడ్డగోలుగా పేదల కడుపుకొట్టిన జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, జే గ్యాంగ్ ను ఏం చేయాలని చంద్రబాబు నిలదీశారు.

వీళ్ల ఇసుక దోపిడీతో ఉపాధిలేక 130 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకు న్నారని, ఇసుక మాఫియా మోసాలను, ఇసుక దోపిడీని ప్రశ్నించినందుకు ఎందరో బలయ్యారన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.35కోట్ల జే ట్యాక్స్ కట్టలేక ప్రేమ్ రాజ్ అనే వ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంటే, ఇసుక అక్రమరవాణాపై ప్రశ్నించాడని వరప్రసాద్ అనే యువకుడికి పోలీస్ స్టేషన్లోనే శిరోముండనం చేశారు. కడప జిల్లాలో జగన్ బంధువు వీరారెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని, ఇసుక దోపిడీని బయటపెట్టిన దండా నాగేందర్ పై అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు పెట్టారని, ఇల్లు కూల్చేస్తామని నోటీసులు ఇచ్చారన్నారు. ఈ దుర్మార్గుల వేధింపులు తట్టుకోలేక నాగేందర్ తండ్రి ఆత్మహత్య చేసుకుంటే, కంచేటి సాయి అనే వ్యక్తిపై పీడీ యాక్ట్ పెట్టి అక్రమ అరెస్ట్ చేశారని, అతని సొంతభూమిలో ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టి కుటుంబసభ్యుల్ని వేధించారని తెలిపారు.

## ఫేక్ ఫెలోస్.. ఫేక్ బిల్లులు

జేపీ వెంచర్స్ సంస్థ ఇచ్చే ఇసుకబిల్లుల్లో ఎక్కడా జీఎస్టీ చెల్లింపు ప్రస్తావన ఉండదు. మరో బిల్లులో చేతిరాతలో జీఎస్టీ వేస్తారు. ఒక్క బిల్లులో కూడా సరైన సమాచార లేదు. దీన్ని బట్టి పోలీసులు తనిఖీలు చేయడం లేదు అని వివరిస్తూ కొన్ని ఫేక్ బిల్లులను చంద్రబాబు చూపించారు. జొన్నవాడ ఇసుక రీచ్ నుంచి రోజుకి 10వేల టన్నులకు పైగా ఇసుక తరలిపోతోంది. నేను స్వయంగా పరిశీలించాను. స్థానిక ఎమ్మెల్యే నేతృత్వంలోనే అక్కడ ఇసుక దోపిడీ జరుగుతోంది. మా ఇంటి పక్కనుంచే రోజుకి కొన్ని వందల లారీల ఇసుక తరలిపోతోంది. అడిగితే సమాధానం చెప్పరని చంద్రబాబు తెలిపారు.

## తవ్వుకో.. దోచుకో.. దాచుకో

ఇసుక తవ్వకాల్లో జగన్ రెడ్డి విధానం 'ఇష్టమొచ్చినట్టు తవ్వుకో.. దొరికిందంతా దోచుకో.... లక్షలకోట్లు దాచుకో'. రాష్ట్రంలో జరుగుతున్నఇసుక దోపిడీపై సీఎం సిగ్గుపడాలి. సీఎం ఇంటికి కూతవేటు దూరంలో, రాజధాని ప్రాంతంలో చుట్టూ జనావాసాల మధ్యలో గుండిమెడలో 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఈసీ **తరువాయి 4లో..**

చైతన్యరథం

# ఏమిటీ జగన్ పైశాచికత్వం?

అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ లక్షలకోట్ల దోపిడీయే ఏకైక లక్ష్యంగా పరిపాలన చేస్తున్న జగన్ రెడ్డి పైశాచికత్వంతో ప్రవర్తిస్తున్నాడని.. తన వైఖరిని ప్రశ్నించిన వారిపై దాడులకు ఉసిగొల్పుతూ, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నాడని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. తన మూకల దాడులకు గురైన వారిపైనే కేసులు పెట్టించడం జగన్ పైశాచిక ఆనందానికి పరాకాష్ట అని ఆయన అన్నారు. శుక్రవారం నాడు జగన్ రెడ్డి ఇసుక దోపిడీని వివరించిన అనంతరం చంద్రబాబు విలేకరుల ప్రశ్నలకు స్పందించారు.

నెల్లూరులో యానాదుల ఇళ్లను కూల్చడంపై జనసేన కార్యకర్తలు బాధితులకు అండగా ఉండి, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిని బెదిరించారని... ఇటువంటి మానసికత కలిగిన జగన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడని, ఆయన్ని ప్రజలు క్షమించకూడదని చంద్రబాబు అన్నారు.




ప్రజలు జగన్ రెడ్డి బట్టలు విప్పి వీధుల్లో నిలబెట్టే రోజు దగ్గర్లోనే ఉందని.. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రజలకోసం పనిచేయాలని చంద్రబాబు సూచించా రు.

ఓటర్ జాబితా సవరణలో భారీ అక్రమాలకు అధికారపార్టీ పాల్పడటంపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని వచ్చే సోమవారం కలిసి పూర్తి ఆధారాలతో వివరిస్తామని చంద్రబాబు తెలిపారు. వైసీపీవారు అక్రమాలకు పాల్పడుతూ నిందలు తమపై వేస్తున్నారని... అధికారంలో ఉన్నది ఎవరనే విషయం మరచి దిగజారుడు తనంతో మాట్లాడుతున్నారని చంద్రబాబు అగ్రహం వ్యక్తంచేశారు.

సుదీర్ఘకాలం తర్వాత జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో పలు అవార్డులు గెలుచుకొని రాష్ట్రానికి గర్వకారణమైన తెలుగు సినీప్రముఖులను కూడా అవమానించే స్థితికి జగన్ రెడ్డి అతని బృందం దిగజారిందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తపరిచారు. తరచుగా 'వైనాట్ 175' అంటూ డాంబికాలు పలికే జగన్ రెడ్డికి రాష్ట్రంలో ప్రజల వ్యతిరేకత తెలిసి వస్తోందని, వైనాట్ 175...వైసీపికి కాదు.. టీడీపీకి మాత్రమేనని ప్రజలు అంటున్నారని చంద్రబాబు తెలిపారు.

## నారా లోకేష్ నేతృత్వంలో వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

- వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్న మంగళగిరి కీలక నాయకులు
- కండువా కప్పి టీడీపీలోకి ఆత్మీయ స్వాగతం పలికిన నారా లోకేష్



నూజివీడు : నారా లోకేష్ నేతృత్వంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఇంకా కొనసాగుతున్నాయి. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం నూజివీడులో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. మంగళగిరి నియోజకవర్గం, దుగ్గిరాలకు చెందిన వైసీపీ ముఖ్య నేతలు గురివిందపల్లి రాజీవ్, నన్నేపాగ ప్రభాకర్ వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దుగ్గిరాలకు చెందిన మరో 30 వైసీపీ కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో టీడీపీ చేరారు. వీరందరికీ నారా లోకేష్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ...నేను గెలవకపోయినా మంగళగిరి ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, గెలిస్తే ఇంకెంత బాగ చేస్తానో ప్రజలకు వివరించాలని నేతలకు సూచించారు. పాదయాత్ర పూర్తయ్యాక మంగళగిరికి వస్తానన్నారు. మరికొద్ది రోజుల్లో వైసీపీ నేతలు డ్రామాలు మొదలు పెడతారని, నాలుగేళ్ల 8 నెలల్లో చేయనిది ఇప్పుడు చేస్తామంటూ వస్తారని, ప్రజలకు వైసీపీ మోసాలు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లోకేష్ యువగళానికి బాలయ్య చిన్న అల్లుడు, కుమార్తే సంఘీభావం

# ఇసుకలో రూ.40వేల కోట్ల భారీ దోపిడీ

2వ పేజి తరువాయి..

లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. పక్కనే డీజీపీ కార్యాలయం ఉంది. అచ్చంపేట మండలం కొత్తపల్లిలో ఈసీ అనుమతి లేకుండానే 3 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా తవ్వేస్తున్నారు. ఈ విధంగా రాష్ట్రంలో కొన్ని వందల డంప్ లలో లక్షలాది టన్నులు ఇసుకను అక్రమంగా నిల్వచేశారు. ఏ నది వద్ద చూసినా వందలాది వాహనాలు.. రీచ్ ల పక్కన, సమీపప్రాంతాల్లో అనకొండలను తలపించేలా జగన్ రెడ్డి సృష్టించిన ఇసుక కొండలు కనిపిస్తున్నాయన్నారు

ఎన్జీటీ స్పష్టంగా చెప్పినా, సుప్రీంకోర్టు ఆదేశించినా, ఎక్కడా ఇసుక తవ్వ కాలు ఆపింది లేదు. గూగుల్ మ్యాప్ లో చూస్తే ఇప్పటికీ రీచ్ లలో జరిగే తవ్వకాలు, రీచలలో వేసిన రోడ్లు, రవాణాకు సిద్ధంగా ఉన్న వాహనాల వరసలు చాలా స్పష్టంగా కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి అంటూ బారులుతీరిన లారీల గూగుల్ చిత్రాలను చంద్రబాబు విలేకరులకు చూపెట్టారు.

### రాజధానినీ వదలడంలేదు

రాజధాని అమరావతిలో జరిగే ఇసుక అక్రమ తవ్వకాలపై వైకుంఠపురానికి చెందిన సర్పంచ్ మేకల విఠల్ రావు హైకోర్టుకు వెళ్లాడు. సదరు పిటిషన్ పై హైకోర్టు ఎన్ని రీచ్ లలో ఎంత మేరకు తవ్వకాలు జరుపుతున్నారు, ఏస్థాయిలో ఇసుక నిల్వలున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి,ఇతరత్రా సమాచారం మొత్తం సేకరించి, న్యాయ స్థానం ముందు ఉంచాలని చెప్పింది. జియో ట్యాగింగ్ ద్వారా పరిశీలించి, మైనింగ్, రెవెన్యూ, ఇతర శాఖలు, న్యాయవాదులు పరిశీలించి, లక్షా 60 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక ఉందని తేల్చారు. వాస్తవంగా మరో ప్రైవేట్ పార్టీ ఇచ్చిన సమాచారంలో మాత్రం 5 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వినట్లు తేలింది. స్టాక్ అనుమతి ఉన్నది కేవలం 70వేల క్యూబిక్ మీటర్లకు అయితే, ఏ స్థాయిలో దోపిడీ చేస్తున్నారో తెలుస్తోంది అని చంద్రబాబు పేర్కొన్నారు.

### ఈ పది ప్రశ్నలకు 48 గంటల్లో సమాధానం చెప్పాలి

జగన్ బృందం ఇసుక దోపిడీని సచిత్రంగా కళ్లకు కట్టినట్లు వివరించిన చంద్రబాబు జగన్ రెడ్డికి పై ప్రశ్నలు సంధించి, 48 గంటల్లోగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందన అనంతరం తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామ న్నారు. తప్పులు చేసిన వారినెవరినీ వదిలిపెట్టమని, ప్రజాకోర్టులో శిక్షించేవరకు ఉద్యమిస్తామని చంద్రబాబు హెచ్చరించారు.

### చంద్రబాబు సంధించిన పది ప్రశ్నలు :







### ప్రజలు అధికారమిచ్చింది సంపద ఊడ్చటానికి కాదు

ప్రజలు నమ్మి అధికారమిచ్చింది రాష్ట్ర సంపదను ఊడ్చేయడానికి కాదని.. ట్రస్టీగా కాపాడటానికని, జగన్ రెడ్డి ఇందుకు పూర్తి విరుద్ధంగా నడుచుకుంటున్నాడని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే దోపిడీకి పాల్పడితే దాన్ని నివారిం చడానికి వ్యవస్థాగత ఏర్పాట్లు ఉంటా యని.. అవన్నీ నేడు విఫలమయ్యాయన్నారు. ఉన్నత ఐఏఎస్ అధికారుల స్థానాల్లో డిప్యుటేషన్ పైన ఇతర అధికారుల్ని నియమిం చి వారిని తమ దోపిడీకి వాడుకుంటున్నారని చంద్రబాబు చెప్పారు. తాత్కాలికంగా తప్పించుకున్నా చివరకు అట్టివారు దోషులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. మైనింగ్, పోలీస్, విజిలెన్స్, ఏసీబీ విభాగాలు విఫలమైనందునే ఎన్జీటీ స్పందించి, ఉత్తర్వులిస్తే వాటిని వక్రీకరించి అనవసర అప్పీళ్ల పేరిట సుప్రీంకోర్టు చుట్టూ తిరుగుతూ, ప్రజాధన దుర్వినియోగం చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నూజివీడులో యువగళం యాత్రను అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు

## పాదయాత్రపై రాళ్లు విసిరిన వైసీపీ కార్యకర్తలు - టీడీపీ కార్యకర్తలపైనే పోలీసుల లాఠీచార్జి

నూజివీడు: దాడులను ప్రతిఘటిస్తూ.. కవ్వింపు చర్యలను ఎదుర్కొంటూ.. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ముందుకు సాగుతోంది. యువగళం యాత్రను అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోంది. వైకాపా శ్రేణులు ముందస్తు వ్యూహాలతో దాడులకు తెగబడతారని పోలీసులకు ముందుగానే సమాచారం ఇస్తున్నా.. పోలీసుల వెంటే వైసీపీ కార్యకర్తలు వస్తుండటం విమర్శలకు తావిస్తోంది. బాధ్యులను వదిలేసి బాధితులపై కేసులు నమోదు చేయడం పోలీసులకు పరిపాటిగా మారింది. యువగళం పాదయాత్ర 194వ రోజు నూజివీడు వద్ద వైకాపా శ్రేణులు.. తెదేపా కార్యకర్తలపై దాడులకు తెగబడితే డీఎస్పీ అక్కడే ఉండి చోద్యం చూస్తూ తెలుగుదేశం శ్రేణులపైకి పోలీసులను ప్రయోగించడం చర్చనీయాంశంగా మారింది. మీర్జాపురం నుంచి గొల్లపల్లి, మొరసపూడి, తుక్కులూరు వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం తలెత్తింది. యువగళం పాదయాత్రపై వైసీపీ కార్యకర్తలు రాళ్లు విసిరారు. జెండాలు పట్టుకొచ్చిన వైకాపా కార్యకర్తలను పోలీసులు నియంత్రించలేదు. వైకాపా శ్రేణుల్ని ప్రతిఘటించేందుకు యత్నించిన తెలుగుదేశం శ్రేణులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. తెలుగుదేశం కార్యకర్తలపై లాఠీలు ఝుళిపించిన పోలీసులు.. వైకాపా శ్రేణులకు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపారు. తుక్కులూరు వద్ద ఘర్షణకు అవకాశం ఉందని తెదేపా శ్రేణులు ముందుగానే డీఎస్పీకి సమాచారం ఇచ్చినా...డీఎస్పీ అక్కడే ఉండి



వైకాపా కవ్వింపు చర్యలను పర్యవేక్షించారే తప్ప అక్కడి నుంచి వారిని పంపే ప్రయత్నం చేయలేదు. నూజివీడు చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎమ్మెల్యే మేకా ప్రతాప్ కార్యాలయం పైకి వైసీపీ కార్యకర్తలు ఎక్కి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. లోకేష్ పాదయాత్రగా వస్తున్న సమయంలో వైసీపీ ఎమ్మెల్యే కార్యాలయం పై నుంచి వెకిలి చేష్టలతో తెలుగుదేశం శ్రేణుల్ని వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద స్టూల్‌పై లోకేష్ నిలబడి అభివాదం చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం ఎదురు భవనం నుంచీ పెద్ద ఎత్తున పూలు జల్లుతూ లోకేష్‌కు నూజివీడు వాసులు ఘన స్వాగతం పలికారు.

### అవి రెచ్చగొట్టే వ్యాఖ్యలా: లోకేష్

అమరావతి: గన్నవరం సభలో ప్రసంగాలకు సంబంధించి తెలుగుదేశం నేతలపై కేసులు నమోదు చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ స్పందించారు. యువగళం సభలో నేను, మా టీడీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశామని పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నా తల్లిని అవమానించినవాళ్లు, మరో తల్లిని అవమానించకుండా బుద్ధి చెబుతాననడం రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాకంటక పాలకులని ప్రశ్నించే బాధ్యతని ప్రతిపక్ష టీడీపీ నిర్వర్తించడం నేరం ఎలా అవుతుందన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు అంటే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుపై ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ రెడ్డి చేసినవని చెప్పుకొచ్చారు. అపోజిషన్ లీడర్‌లా కాకుండా ఫ్యాక్షనిస్టులా చంద్రబాబుని కాల్చి చంపండి, ఉరి వేయండి, చెప్పులతో కొట్టండి, చీపుర్లతో తరమండి అని విద్వేషం నింపే ప్రసంగాలు చేశారని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దాడి చేసి తప్పుడు కేసులా?.. భయపడేది లేదు

### పోలీసుల తీరుపై మండిపడ్డ టీడీపీ నేతలు

నూజివీడు: పోలీసులు ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడబోమని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన తమ పైనే పోలీసులు అక్రమంగా ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసులు పెట్టటం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో భయపెట్టి, బెదిరించేందుకే అధికార పార్టీ నేతలు తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని విమర్శించారు. యువగళం బస కేంద్రం వద్ద శుక్రవారం టీడీపీ నేతలు విలేకరులతో మాట్లాడారు.

### లోకేశ్ పాదయాత్రతో వైసీపీ నేతల్లో భయం: కొల్లు



లోకేశ్ పాదయాత్ర సక్సెస్ చూసి వైసీపీ నేతల్లో భయం పట్టుకుంది. జిల్లాలోని 16 నియోజకవర్గాల్లో వైసీపీకి డిపాజిట్ లేకుండా చేసి టీడీపీ దెబ్బ చూపిస్తాం. కొడాలి నాని రాజకీయ వ్యభిచారి. తన స్వార్థం కోసం కొడాలి నాని ఏమైనా చేస్తాడు. చివరికి జగన్‌కి సైతం ద్రోహం చేస్తాడు. విడిపోయిన ఏపీ నిర్మాణం కోసం చంద్రబాబు కృషి చేశారు. ఓటమి భయం వైసీపీ నేతల మొహాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. మా మీద కేసులు పెడితే భయపడే పరిస్థితి లేదు. బందరు పిచ్చోడు ఏదో వాగుతున్నాడు. వైసీపీ ఖాళీ అవుతోంది. టీడీపీలోకి నేతలు వలస వస్తున్నారు. పోసానికి లోకేశ్ మీద కాదు.. జగన్ మీదనే భయం ఉందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

### తప్పుడు కేసులకు భయపడేది లేదు: దేవినేని ఉమా



పోలీసుస్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినందుకు మాపై కేసు పెట్టారు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టిన వింత పోకడ సైకో పాలనలో చూస్తున్నాం. అమెరికాలో ఉన్న నాయకులపైనా తప్పుడు కేసులు పెట్టారు. యార్లగడ్డ ఇన్‌ఛార్జిగా వచ్చిన 24 గంటల్లోనే 3 కేసులు పెట్టారు. తప్పుడు కేసులకు భయపడేది లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

### కుట్రలో భాగంగానే తప్పుడు కేసులు: ప్రత్తిపాటి



ఎన్నికల సమయంలో బ్లాక్ మెయిల్ చేసే కుట్రలో భాగంగానే తప్పుడు కేసులు పెడుతున్నారు. ఎన్నికల్లో మమ్మల్ని ఎదుర్కోలేకే కుట్రలు చేస్తున్నారు. తప్పుడు కేసులతో సంస్కార హీనులుగా మిగిలిపోతున్నారు. కొందరు పోలీసులు ఖాకీ చొక్కా తీసి వైసీపీ చొక్క వేసుకున్నారు. అధికార పార్టీకి తొత్తులా వ్యవహరిస్తున్న కొందరు పోలీసుల పేర్లను లోకేశ్ రెడ్ బుక్ లో రాసుకున్నారు. వారిపై అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటాం. వీరవల్లి పీఎస్ లో ఒకేసారి ఫిర్యాదు చేస్తే.. మా ఫిర్యాదుపై కేసులు ఎందుకు పెట్టలేదు? వైసీపీ పని అయిపోయింది. అందుకే కేసుల ద్వారా భయపెట్టాలని చూస్తున్నారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు.

### రంగన్నగూడెం ఘర్షణల్లో టీడీపీ నేతలపై కేసు... ఏ1గా యార్లగడ్డ



ఇటీవల నారా లోకేశ్ పాదయాత్ర సందర్భంగా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం రంగన్న గూడెంలో టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు చోటుచేసుకోవడం తెలిసిందే. లోకేశ్ పాదయాత్రలో మొదలైన ఉద్రిక్తతలు, పోలీస్ స్టేషన్ ఆవరణలోనే పరస్పరం దాడులు చేసుకునేంత వరకు వెళ్లాయి. అయితే ఈ ఘర్షణలకు సంబంధించి పోలీసులు టీడీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. ఈ కేసుల్లో 50 మందికి పైగా నిందితులుగా పేర్కొన్నారు. వైసీపీకి రాజీనామా చేసి ఇటీవలే టీడీపీలో చేరిన యార్లగడ్డ వెంకట్రావును ఈ కేసులో ఏ1గా పేర్కొనడం గమనార్హం. అమెరికాలో ఉన్న అళ్ల గోపాలకృష్ణ అనే వ్యక్తిని కూడా ఈ కేసుల్లో నిందితుడిగా పేర్కొన్నట్టు సమాచారం. ఇక, టీడీపీ మాజీ మంత్రులు దేవినేని ఉమ, కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణలపైనా రంగన్నగూడెం ఘర్షణలకు సంబంధించి కేసు నమోదైంది.

### గన్నవరం సభలో ప్రసంగాలపై అయ్యన్నపాత్రుడు, బుద్దా వెంకన్నపై కేసులు



ఈ నెల 22వ తేదీన గన్నవరంలో జరిగిన యువగళం సభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి టీడీపీ నేతలు అయ్యన్నపాత్రుడు, బుద్దా వెంకన్నపై కేసులు నమోదయ్యాయి. సభలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ ఆత్కూరు పోలీస్ స్టేషన్‌లో వైసీపీ నేత, మాజీమంత్రి పేర్ని నాని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై అయ్యన్నపాత్రుడు, బుద్దా వెంకన్నపై పోలీసులు విడివిడిగా కేసులు నమోదు చేశారు. రంగుల రాణి రోజా మేకప్ చూస్తే రాత్రులు కూడా భయమేస్తుందంటూ అంటూ అయ్యన్న చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు అయ్యింది. ఇక ముఖ్యమంత్రిని ఆర్థిక ఉగ్రవాది, సైకో, ధన పిశాచి, పనికిమాలినవాడు అంటూ విమర్శలు చేశారని కేసు నమోదు చేశారు. అయ్యన్నపై 153a, 354A1(4), 504, 505(2), 509 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు కాగా.. బుద్దా వెంకన్నపై 153, 153a, 505(2), 506 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది.

## వాన్‌పిక్ కేసులో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: వాన్‌పిక్ కేసులో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ జరిపి, ఉత్తర్వులిచ్చేవరకు వాన్‌పిక్ భూములపై స్టేటస్ కో అమలు చేయాలని అదేశించింది. వాన్‌పిక్ భూములను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అటాచ్ చేయటం చెల్లదంటూ గతంలో వాన్‌పిక్‌కు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన హైకోర్టు తీర్పుపై తీర్పుపై ఈడీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అభయ్, ఎస్.ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం ముందు శుక్రవారం ఈడీ పిటీషన్ విచారణకు వచ్చింది. దీనిపై వాన్‌పిక్ ప్రాజెక్ట్ తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ ఇప్పటికే 15 ఏళ్లు వృథాగా గడిచిపోయాయన్నారు. దేశాల మధ్య సంబంధాలకు ఈ అంశం ముడిపడి ఉందన్నారు. విచారణలో జాప్యంతో ప్రాజెక్టు ముందుకు కదలట్లేదన్నారు. ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్ ఉంటే విచారణ జరపవచ్చన్నారు. మొత్తం ప్రాజెక్టు భూములను ఈడీ అటాచ్ చేయడం తగదన్నారు. దీనిపై ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ జరిపి, ఉత్తర్వులిచ్చేవరకు వాన్‌పిక్ భూములపై యథాతథ స్థితి అమలు చేయాలని ఆదేశించింది.

## వీఆర్ఏల చలో విజయవాడ ఉద్రిక్తం

విజయవాడ: వీఆర్ఏలకు వేతనం పెంచాలనే డిమాండ్‌పై చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తతకు దారి తీసింది. వీఆర్ఏల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. ఉదయం నుంచి ఎక్కడ వారిని అక్కడే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు, ప్రైవేటు ఫంక్షన్ హాళ్లకు తరలించారు. అయినా, పోలీసుల ఆంక్షలు ఛేదిస్తూ అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వీఆర్ఏలు విజయవాడ చేరుకున్నారు. తమకు కనీస వేతనం ఇవ్వాలని ఆందోళన చేస్తే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం దారుణమని వీఆర్ఏలు మండిపడ్డారు. వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతగా తెలంగాణతో సమానంగా వేతనాలు మంజూరు చేస్తామని చెప్పిన జగన్... అధికారంలోకి వచ్చాక తమకు తీవ్ర అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. 2019కి ముందు ఆందోళన చేస్తున్న తమ వద్దకు వచ్చి.. న్యాయం చేస్తానన్న జగన్ మాట తప్పి, మడమ తిప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కరించాలని ఆందోళనకు దిగితే పరిష్కరించలేని ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిర్బంధించడం అన్యాయమని దుయ్యబట్టారు. వేతనాలు పెంచని వైకాపా ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.10,500ల వేతనంతో కుటుంబాన్ని ఎలా పోషించాలని వీఆర్ఏలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెదేపా హయాంలో ఇచ్చిన రూ.300 డీఏను రద్దు చేయడం ఎంత వరకు సబబని సీఎం జగనన్ను నిలదీశారు. నామినీ వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని వీఆర్ఏ సంఘం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తప్పుడు సమాచారంతో ఓట్లు తొలగింపునకు దరఖాస్తు చేస్తే కేసు

అమరావతి : ఆదేశాలు ఓట్లు తొలగింపు కోసం తప్పుడు సమాచారంతో దరఖాస్తు చేస్తే కేసు నమోదు చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలు ఇచ్చారు. ఒకే వ్యక్తి 5 కంటే ఎక్కువ దరఖాస్తులు ఇస్తే వాటిపై ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఈఆర్‌వో) స్వయంగా పరిశీలన చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన సమాచారం క్షేత్ర స్థాయిలో రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లకు ఇవ్వాలని ఈఆర్‌వోలను ఆదేశించారు. అభ్యంతరాలు వ్యక్తం చేసిన వ్యక్తి కూడా విచారణకు రావాలంటూ నోటీసులు ఇవ్వాలన్నారు.

## చేపలు చోరీ చేసిన వైసీపీ నేతలు

గుంటూరు: గ్రామ చేరువులోని చేపలను వైసీపీ నేతలు చోరీ చేశారు. చేపలు చోరీ చేసిన వైసీపీ నేతలు – గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో ఈ ఘటన జరిగింది. గ్రామ పంచాయతీ చెరువులో వైసీపీ నేతలు రహస్యంగా చేపలు దొంగతనం చేశారు. అర్ధరాత్రి వలలతో చెరువులో చేపలు పట్టించారు. ప్రశ్నించిన పంచాయతీ సిబ్బందిపై వైసీపీ నేతలు దౌర్జనానికి దిగారు. దీనిపై ఉన్నతాధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేయటంతో విషయం వెలుగులోకి వచ్చింది.

## అధికారపార్టీ కార్పొరేటర్‌కు దేహశుద్ధి

విజయవాడ: విజయవాడలో ఒక మహిళను లోబరుచుకుని, చిత్రహింసలకు గురి చేసిన అధికారపార్టీ కార్పొరేటర్‌కు ఆమె బంధువులు దేహశుద్ధి చేశారు. సదరు మహిళ ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం స్థానిక వైసీపీ కార్పొరేటర్‌ను ఆశ్రయించింది. ఈ క్రమంలో ఈ మహిళను అధికారపార్టీ కార్పొరేటర్ మాయ మాటలతో లోబరుచుకున్నాడు. అనంతరం విభేదాలు రావటంతో ఆ మహిళను చిత్రహింసలకు గురి చేశాడు. విషయం తెలియడంతో ఆ మహిళ కుటుంబ సభ్యులు కార్పొరేటర్‌కు దేహశుద్ధి చేశారు.

# నూజివీడులో హుషారుగా సాగుతున్న యువగళం



- దారిపొడవునా యువనేతకు ప్రజల ఆత్మీయ స్వాగతం
- లోకేష్‌ను కలిసిన ముస్లింలు, దళితులు, కిరాణా వ్యాపారులు, హమాలీ వర్కర్లు
- నేడు ముసునూరులో రచ్చబండ కార్యక్రమం

నూజివీడు: రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. 194వ రోజు మీర్జాపురం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. భారీగజమాలలతో యువనేతను గ్రామాల్లోకి స్వాగతించారు. యువనేతతో ఫోటోలు దిగేందుకు యువతీయువకులు పోటీపడ్డారు. యువనేత నారా లోకేష్ రాకతో నూజివీడులో జనసం ద్రంగా మారింది. నూజివీడు ప్రజలు, టీడీపీ నాయకు లు, కార్యకర్తలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. లోకేష్‌ని చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి వచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్ కి అభివాదం చేశారు. అందరినీ కలుస్తూ ప్రజల కష్టాలు తెలుసుకున్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలతో బతుకు భారంగా మారింది. ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ జగన్ ప్రభుత్వం మమ్మలని వేధిస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పెంచిన పన్నులు, విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.



పాదయాత్రకు అడ్డంకులు సృష్టించేందుకు నూజివీడు శివార్లలో యువగళం పాదయాత్రపై రాళ్లు విసిరిన వైసీపీ పేటీఎం బ్యాచ్ రాళ్లు రువ్వి రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారు. ప్రతిఘటించిన యువగళం కార్యకర్తలపై పోలీసులు జులుం ప్రదర్శించారు. యువనేత లోకేష్ పాదయాత్ర దారిలో వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి సమస్యలు చెప్పుకున్నారు. ముస్లింలు, దళితులు, కిరాణా వ్యాపారులు, హమాలీ వర్కర్లు యువనేతను కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. మరికొద్దిరోజుల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా నిలుస్తుందని చెప్పారు. నూజివీడులో మామిడిరైతులతో సమావేశమైన యువనేత లోకేష్ వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. మీర్జాపురం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర గొల్లపల్లి, మోర్సపూడి, తుక్కులూరు, నూజివీడు మీదుగా పోతిరెడ్డిశివారు విడిది కేంద్రానికి చేరుకుంది. 194వరోజు యువనేత లోకేష్ 20 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2595.8 కి.మీ.ల మేర పూర్తయింది. శనివారంనాడు సింహాద్రిపురం వద్ద యువగళం పాదయాత్ర 2600 కి.మీ.ల మైలురాయికి చేరుకోనుంది. మధ్యాహ్నం ముసునూరులో రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నారు.

ప్రాసెసింగ్ యూనిట్లతో మామిడి రైతులను ఆదుకుంటాం

# మామిడి పంటకు ఉపాధి హామీ పథకాన్ని అమలుచేస్తాం

అధికారంలోకి వచ్చాక చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేస్తాం! - మామిడిరైతులతో ముఖాముఖిలో యువనేత నారాలోకేష్



నూజివీడు: రాష్ట్రంలో అధునాతన మామిడి రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి కొత్త మామిడి రకాలు అభివృద్ధి చేస్తాం. ఇతర దేశాలకు కావాల్సిన రకాలు కూడా ఇక్కడ పెంచే అవకాశాలు ఉన్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పల్పింగ్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి మామిడి రైతులను ఆదుకుంటామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. నూజివీడులో మామిడి రైతులతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... నూజివీడు ప్రాంతంలో ఉన్న రీసెర్చ్ సెంటర్ ని బలోపేతం చేస్తాం. మామిడి రైతులు దళారుల చేతిలో నష్టపోతున్నారు. మామిడి అమ్మకానికి మార్కెట్ లింక్ చేస్తాం. పెద్ద సంస్థల తో డైరెక్ట్ గా ఒప్పందం చేసుకొని రైతుకి లబ్ధి జరిగేలా చూస్తాం. మామిడి పంట కి మెరుగైన ఇన్స్యూరెన్స్ పథకం అమలు చేయాల్సిన అవసరం ఉంది. పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న మంచి విధానాలు అధ్యయనం చేసి ఇక్కడ కూడా మామిడిపంటకు కి బీమా అమలు చేస్తాం. నూజివీడు, తిరువూరు, మైలవరం మామిడి రైతులకి లాభం వచ్చేలా స్థానికంగా మార్కెట్, కోల్డ్ స్టోరేజ్, రైపినింగ్ ఛాంబర్స్ ఏర్పాటు చేస్తాం. జ్యూస్ ఫ్యాక్టరీ కి కావాల్సిన మామిడి రకాలు వేరు. వాటిని పెంచడం ద్వారా ఫ్యాక్టరీలు ఏర్పాటు చెయ్యడానికి అవకాశం ఉంటుంది. నూజివీడు ప్రాంతంలో జ్యూస్ ఫ్యాక్టరీల ఏర్పాటుకి కృషి చేస్తాం.

### మోటార్లకు మీటర్లను ఒప్పుకోవద్దు

నూజివీడు మామిడి ప్రపంచం మొత్తం ఫేమస్. మామిడి గిట్టుబాటు కాక రైతులు అంతా పామ్ ఆయిల్ వైపు మళ్లారు. కరోనా కంటే జగనోరా వైరస్ ప్రమాదకరం. రైతు భరోసా 12,500 ఇస్తానని కేవలం 7,500 ఇచ్చి మోసం చేసాడు. ఒక్కో రైతు కి జగన్ చేసిన మోసం రూ.25వేలు. చింతలపూడి ప్రాజెక్ట్ పూర్తి చేస్తానని జగన్ మోసం చేసాడు. ఇన్పుట్ సబ్సిడీ లేదు, పంట నష్ట పరిహారం ఇవ్వలేదు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపి దేశంలోనే నంబర్ 3 గా ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే నంబర్ 2 గా ఉంది. రైతుల మోటార్లుకు మీటర్లు పెట్టాలని సైకో సిఎం ఆలోచిస్తున్నాడు. ఎట్టి పరిస్థితుల్లో వాటిని అంగీకరించొద్దు.

### చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేస్తాం

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ని మొదటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తాం. జగన్ పాలనలో డ్రిప్ ఇరిగేషన్ ని నాశనం చేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రిప్ ఇరిగేషన్ అందిస్తాం. రైతు రథాలు, సూక్ష్మ పోషకాలు, ఇతర పనిముట్లు సబ్సిడీలో అందజేస్తాం. మామిడి పంటను ఉపాధి హామీ పథకంతో మొదటి మూడేళ్లు అనుసంధానం చేసే అవకాశం ఉంది. అది ఖచ్చితంగా చేస్తాం.

### పోలవరాన్ని నాశనం చేశారు

చంద్రబాబుది పోలవరం రేంజ్...జగన్ ది మురికి కాలువ రేంజ్. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏ జాతీయ ప్రాజెక్టు తొందరగా పూర్తి కాలేదు అందుకే పోలవరం బాధ్యత చంద్రబాబు గారు తీసుకొని 72 శాతం పూర్తి చేశారు. జగన్ వచ్చి పోలవరాన్ని నాశనం చేశాడు. పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుంది అంటే ఒక మంత్రి బుల్లెట్ దిగిందా అంటాడు. ఇంకో మంత్రి అరగంట అంటాడు. పట్టిసీమను జగన్ దండగ అన్నాడు. ఇప్పుడు అదే జగన్ కి దిక్కైంది. మామిడి బోర్డు ఏర్పాటు పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

### జగన్ ది హాలీడేల ప్రభుత్వం

జగన్ పాలనలో క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, ఆక్వా హాలిడే చూస్తున్నాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కఠినమైన చట్టం తీసుకొస్తాం. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మే కంపెనీల పై చర్యలు తీసుకుంటాం. మామిడి ఉత్పత్తుల ఎక్స్ పోర్ట్ కోసం అవసరమైన డ్రైయర్లు సబ్సిడీ లో అందిస్తాం. జగన్ పాలనలో వ్యవసాయ శాఖ, మంత్రి ఉన్నారా అనే అనుమానం వస్తుంది. రైతులు ఇబ్బందుల్లో ఉంటే జగన్ ప్యాలస్ లో పడుకున్నాడు. జగన్ బటన్ కి పవర్ పోయింది. అందుకే బటన్ నొక్కినా డబ్బులు పడటం లేదు.

### ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వర రావు మాట్లాడుతూ...

జాతీయ స్థాయిలో నూజివీడు మామిడి కి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ మధ్య కాలంలో మామిడి రైతుల కష్టాలు వర్ణనాతీతం. జగన్ పాలనలో మామిడి రైతులకి ఎటువంటి సాయం అందడం లేదు. టీడీపీ హయాంలో మొక్క డ్రిప్, ఇన్పుట్ సబ్సిడీ అందించాం. మామిడి రైతులు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మామిడి రైతుల కష్టాలు తీరుస్తాం.

### మామిడి రైతులు మాట్లాడుతూ...



మామిడి రైతుల పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. బంగినపల్లి మామిడి కిలోకి రూపాయి వచ్చిన దుస్థితి చూశాం. జగన్ పాలన లో మామిడి రైతులు పూర్తిగా కుప్పకూలిపోయాం. మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. మార్కెటింగ్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నాం. నూజివీడు, మైలవరం, తిరువూరు రైతులకి ఉపయోగపడేలా మార్కెట్ కావాలి. పొగాకు బోర్డు మాదిరి మామిడికి కూడా బోర్డు పెడితే రైతులకి లాభం వస్తుంది.



గ్రామం యూనిట్‌గా ఇన్స్యూరెన్స్ కల్పించాలి. టీడీపీ హయాంలో మామిడి రైతులకు డ్రిప్, ఫ్రూట్ కవర్, ఇతర పనిముట్లు సబ్సిడీ లో ఇచ్చారు. జగన్ ప్రభుత్వం ఎటువంటి సాయం అందడం లేదు. జగన్ పాలనలో గిట్టుబాటు లేక రోడ్డు మీద పారబోసుకున్న రోజులు ఉన్నాయి. జగన్ పాలనలో పురుగుల మందులు, ఎరువుల ఖర్చులు ఎక్కువ అయ్యాయి. మామిడి పంట ను ఉపాధి హామీ పథకం తో అనుసంధానం చేస్తే మేలు జరుగుతుంది.

### డ్రైయింగ్ యూనిట్లు పెట్టాలి

మామిడి పంటకు తెగుళ్లు రాకుండా టీడీపీ హయాంలో ఇంటిగ్రేటెడ్ పెస్ట్ కంట్రోల్ ఏర్పాటు చేశారు. జగన్ పాలనలో ఎటువంటి సాయం లేక తీవ్రంగా నష్టపోతున్నాం. పల్ప్, డ్రై మామిడి, పౌడర్ ఉత్పత్తి చేసే యూనిట్లు పెడితే మామిడి రైతుకి మేలు జరుగుతుంది. జగన్ పాలనలో నకిలీ పురుగుల మందుల వలన 10 సార్లు కొట్టాల్సిన పరిస్థితి వచ్చింది. నాణ్యమైన విత్తనం, పురుగుల మందులు, ఎరువుల ఇవ్వాలి. జగన్ పాలనలో మామిడి పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయింది. కొమ్మ కత్తిరింపు కి కూడా సాయం అందడం లేదు. డ్రిప్, మొక్కల సబ్సిడీ లేదు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల రేట్లు విపరీతంగా పెంచేశారు.





# భూ సమస్యలను పరిష్కరించాలి: వేంపాడు గ్రామస్తులు

నూజివీడు నియోజకవర్గం గొల్లపల్లి శివారు వేంపాడు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామ అగ్రహారంలో 3,356.23 ఎకరాల ఈనాం భూములు ఉన్నాయి. గన్నవరం, నూజివీడు నియోజకవర్గాల్లో 5 గ్రామాలకు చెందిన 1,350 మందికి చెందిన భూములు ఇక్కడ ఉన్నాయి. మా గ్రామం నేటికీ సర్వే సెటిల్‌మెంట్ కి నోచుకోలేదు. మా గ్రామ భూ సమస్యలపై స్థానికేతర భూస్వాములు సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడారు. రైతులను ఇబ్బందులు పెడుతున్న జీఓలు 79, 102లను రద్దు చేయించాలి. టీడీపీ అధికారంలోకి వచ్చాక మా గ్రామ భూ సమస్యలను పరిష్కరించాలి.







## అధ్యయనం చేసి సముచితమైన నిర్ణయం

ఈనాం భూములకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల సమస్యలున్నాయి. కేసులు కోర్టుల్లో ఉండి న్యాయపరమైన చిక్కుల కారణంగా దీర్ఘకాలంగా రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఈనాం భూములకు సంబంధించి అధ్యయనం చేసి సముచితమైన నిర్ణయం తీసుకుంటాం.

## ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు లేక ఇబ్బందులు: మోర్సపూడి ముస్లింలు

నూజివీడు నియోజకవర్గం మోర్సపూడి ముస్లిం మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సుమారు 150 ముస్లిం మైనారిటీ కుటుంబాలు ఉన్నాయి. మాకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. వైసీపీ ప్రభుత్వం దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేసింది. మీరు అధికారంలోకి వచ్చాక మాకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి. గత ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమ పథకాలు కొనసాగించాలి.

## అందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం

జగన్ ప్రభుత్వానికి ముస్లింల ఆస్తులపై ఉన్న శ్రద్ధ మైనారిటీల సంక్షేమంపై లేదు. వేలకోట్ల వక్ఫ్ ఆస్తులను వైసీపీ నేతలు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మైనారిటీలకు గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాల్నీ అమలుచేస్తాం. దుల్హాన్ పథకాన్నీ ఎటువంటి కొర్రీలు లేకుండా పేద ముస్లింలదరికీ వర్తింపజేస్తాం. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి ముస్లింల ఆర్థిక స్వావలంబనకు కృషిచేస్తాం. ఇల్లులేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం.

## అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు: తుక్కులూరు గ్రామ దళితులు

నూజివీడు నియోజకవర్గం తుక్కులూరు గ్రామదళితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో ఎస్సీలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. డ్రైనేజీలు, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేసి మాకు ద్రోహం చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ తొలగించారు. గురుకుల పాఠశాలలో వసతులు లేవు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు. ఎస్సీ, ఎస్టీలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

## తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం

ఎన్నికల సమయంలో నా ఎస్సీలంటూ దళితులపై కపటప్రేమ ఒలకబోసిన ముఖ్యమంత్రి ఏరుదాటాక తెప్పతగలేసిన చందంగా వ్యవహరిస్తున్నారు. నాలుగేళ్లుగా దళితులకోసం ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టని జగన్, గతంలో మేం అమలుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దుచేశారు. దళితులకు చెందాల్సిన ఎస్సీ రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. చరిత్రలో తొలిసారిగా రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా దళితుల భూమి విస్తీర్ణం తగ్గిపోయింది. పేదదళితుల ఉన్నత విద్యాభ్యాసం కోసం అమలుచేసిన అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని అడ్డగోలు నిబంధనలతో నిర్వీర్యం చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలు చేయడం నిత్యకృత్యంగా మారింది. టిడిపి అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. ఎస్సీలకు పక్కా ఇళ్లు, దళితవాడల్లో డ్రైనేజీలు, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. ఎస్సీ, ఎస్టీలపై జగన్ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం.

## సమస్యగా బెల్లం అమ్మకం: కిరాణా వ్యాపారులు

నూజివీడు పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద పట్టణ కిరాణా మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మేం నూజివీడు పట్టణంలో వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. మా పట్టణంలో మాల్స్, బ్రాండెడ్ కంపెనీల వల్ల మేం నష్టపోతున్నాం. అనేక సమస్యల మధ్య మా వ్యాపారాలు కొనసాగిస్తున్నాం. క్యారీబ్యాగులు ప్రజలకు నిత్యావసరంగా మారాయి. క్యారీబ్యాగులు ఉత్పత్తి చేసే వారిని నియంత్రించకుండా మమ్మల్ని అధికారులు ఇబ్బందిపెడుతున్నారు. మా ప్రాంతంలో బెల్లం అమ్మకం సమస్యగా మారింది. ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యాపారులపై అనేక ఆంక్షలు విధిస్తున్నారు. రెండు కేజీలకు మించి అమ్మకూడదు, అమ్మితే ఆధార్, సెల్ నంబర్ తీసుకోవాలంటున్నారు. నూజివీడును కృష్ణాజిల్లాలోనే కొనసాగించాలి. మీరు అధికారంలోకి వచ్చాక కిరాణా వ్యాపారుల సమస్యలను తొలగించాలి.

## స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే పరిస్థితులు కల్పిస్తాం

జె-ట్యాక్స్ విధానాల కారణంగా గత నాలుగేళ్లుగా వ్యాపారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు బెల్లం అమ్మకంపై ఆంక్షలు పెడుతున్న జగన్... ప్రాణాంతమైన జె-బ్రాండ్ల మద్యాన్ని మాత్రం విచ్చలవిడిగా అమ్ముతూ మహిళల తాళిబొట్లు తెంచుతున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యాపారులకు, కిరాణా దుకాణదారులు వేధింపులకు గురవుతున్నారు. వైసిపి ప్రభుత్వం అక్రమాలను ప్రశ్నించిన వ్యాపార ప్రముఖులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తాపై గంజాయి కేసు బనాయించి జైలులో పెట్టారు. నంద్యాల మండీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరువీధి వెంకటసుబ్బయ్య కిరాతకంగా హత్యచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే పరిస్థితులు కల్పిస్తాం. ఉత్పత్తిచేసే ప్రాంతంలోనే క్యారీబ్యాగ్ లను కట్టడిచేసి, పేపర్, క్లాత్, ఇతర పర్యావరణహితమైన బ్యాగ్ లను అందుబాటులోకి తెస్తాం.

## భారంగా నిత్యావసరాల ధరలు: హమాలీ వర్కర్లు

నూజివీడు పెద్దగాంధీ బొమ్మ సెంటర్ లో హమాలీ వర్కర్లు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ముఠాపనులు చేసుకునే జీవించే మాకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు భారంగా మారాయి. కూలీపనులు చేస్తేగానీ ఇల్లుగడవని మేము సొంత ఇళ్లులేక ఇబ్బంది పడుతున్నాం. హమాలీ వర్కర్లకు పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

## ధరలు అదుపులోకి తెస్తాం

జగనాసురుడి అస్తవ్యస్త పాలనలో పేదల బతుకులు దుర్భరంగా మారాయి. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగాయి. టీడీపీ అధికారంలోకి రాగానే ధరలను అదుపులోకి తెచ్చి ఉపశమనం కలిగిస్తాం. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తాం. మహిళలకు ఆడబిడ్డనిధి కింద నెలకు రూ.1500 అందజేస్తాం. హమాలీ వర్కర్లకు చంద్రన్న బీమా పథకాన్ని వర్తింపజేస్తాం.



# ఢిల్లీ లిక్కర్ స్కామ్ నిందితుడికి టీటీడీ బోర్డు సభ్యత్వం!

- ప్రభుత్వ తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- రాజకీయ పునరావాస కేంద్రంగా టీటీడీ పాలకమండలి
- మండిపడుతున్న శ్రీవారి భక్తులు



తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలకమండలి నియామక ప్రక్రియ పూర్తయింది. 24 మంది సభ్యులతో కూడిన టీటీడీ కొత్త పాలకమండలి శుక్రవారం ఏర్పాటైంది. ఈ విషయంపై టీటీడీ అధికారికంగా జాబితాను విడుదల చేసింది. కొద్దిరోజుల క్రితమే టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. టీటీడీ బోర్డును భక్తి భావం, సేవా స్ఫూర్తి కలిగిన వారితో ఏర్పాటు చేయాల్సిందిపోయి పారిశ్రామికవేత్తలు, అవినీతిపరులు, నేరస్థులు, కళంకితులకు చోటు కల్పించడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న శరత్ చంద్రారెడ్డిని పాలకమండలి సభ్యుడిగా ప్రభుత్వం నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టు అయిన శరత్ చంద్రారెడ్డి ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడే ఈ శరత్ చంద్రారెడ్డి... బోర్డు సభ్యునిగా పదవి ఇవ్వడంపై ఏపీ సాధుపరిషత్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకమండలి అనేది.. శ్రీవారి సేవకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ. కీలక నిర్ణయాలు ఆ కోణంలోనే తీసుకోవాలి. కానీ.. రాను రాను రాజకీయ పునరావాస కేంద్రంగా మారిపోయిందని భక్తులు మండిపడుతున్నారు. పరిమితంగా ఉంచాల్సిన టీటీడీ బోర్డును ప్రభుత్వం తన రాజకీయ లబ్ధి కోసం వ్యాపార కేంద్రంగా మార్చేసింది. గతంలో ఏకంగా 75 మందితో జంబో బోర్డును వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 25 మందిని బోర్డు సభ్యులుగాను, మిగతా 50 మందిని ప్రత్యేక ఆహ్వానితులుగాను నియమించింది. ఈ జంబో బోర్డు ఏర్పాటుపై హైకోర్టు మొట్టికాయలు వేయడంతో ప్రత్యేక ఆహ్వానితులుగాను తొలగించింది. తిరుమల తిరుపతి క్షేత్రం ఆధ్యాత్మిక చింతనకు, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తుంది. అట్లాంటి పుణ్య క్షేత్రాన్ని వ్యాపార సంస్థగా మార్చడం తగదని వెంకన్న భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన నియమించిన పాలకమండలి సభ్యులు

1. సామినేని ఉదయభాను (ఎమ్మెల్యే, జగ్గయ్యపేట)
2. పొన్నాడ సతీష్ (ఎమ్మెల్యే, ముమ్మిడివరం)
3. తిప్పేస్వామి (ఎమ్మెల్యే, మడకశిర)
4. మాసీమ బాబు (కడప)
5. యానాదయ్య (కడప)
6. వై. సీతారామిరెడ్డి (కర్నూలు, మంత్రాలయం)
7. సుబ్బరాజు (ఉంగుటూరు)
8. నాగ సత్యం యాదవ్ (ఏలూరు)
9. శిద్దా రాఘువరావు కుమారుడు సుధీర్ (ప్రకాశం)
10. అశ్వథామ నాయక్ (అనంతపురం)
11. డాక్టర్ శంకర్ (తమిళనాడు)
12. కృష్ణమూర్తి (తమిళనాడు)
13. దేశ్‌పాండే (కర్ణాటక)
14. పెనక శరత్ చంద్రారెడ్డి (తెలంగాణ)
15. ఎంపీ రంజిత్ కుమార్ సతీమణి సీతా రంజిత్ రెడ్డి (తెలంగాణ)
16. అమోల్ కాలే (మహారాష్ట్ర)
17. సౌరభ్ బోరా (మహారాష్ట్ర)
18. మిలింద్ నర్వేకర్ (మహారాష్ట్ర)
19. కేతన్ దేశాయ్
20. బోర సౌరభ్
21. మేకా శేషుబాబు
22. రాంరెడ్డి సాముల
23. బాలుసుబ్రమణియన్ పళనిస్వామి
24. ఎస్ఆర్ విశ్వనాథరెడ్డి



















## తెదేపా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నేడే!

మొదటి పేజీ తరువాయి..

పార్టీ నాయకులు, శ్రేణులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాల గురించి వివరించి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను తెలియచెబుతారు. ఆ పథకాలను ఎలా అమలు చేస్తామో, వాటికి సంబంధించిన నిధుల సమకూర్పు గురించి విశదీకరిస్తారు. ఈ అంశాలన్నింటినీ ప్రజల మనస్సుల్లోకి చొచ్చుకుపోయేలా ప్రచారం నిర్వహిస్తారు. అదే సమయంలో పార్టీ అధినేత చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన శనివారం మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగే రాష్ట్ర పార్టీ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఇందుకు సంబంధించిన రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయనున్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీని సర్వ సన్నద్ధం చేసేలా అవసరమైన వ్యూహాన్ని ఈ సమావేశంలో ఖరారు చేస్తారని భావిస్తున్నారు. అన్ని నియోజకవర్గాల నేతల్లో కదలిక తీసుకువచ్చి క్షేత్రస్థాయిలో తిరిగేలా కార్యాచరణ రూపొందిస్తారు. పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పటికే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించారు. మిగిలిన నియోజకవర్గాల్లో కూడా రానున్న రెండు నెలల్లో పర్యటించనున్నారు. వారానికి మూడు, నాలుగు నియోజకవర్గాల్లో ఆయన పర్యటనలు ఉండనున్నాయి. నియోజకవర్గ కేంద్రంలో రోడ్ షో, బహిరంగ సభ ఉండేలా పర్యటన ఖరారు చేయనున్నారు. మరోపక్క యువనేత లోకేష్ పాదయాత్ర అద్భుతమైన ప్రజాదరణతో సాగుతోంది. లోకేష్ ఇప్పటివరకూ తిరిగిన జిల్లాల్లో ఆయన పాదయాత్రకు అనూహ్యమైన స్పందన వచ్చింది. పార్టీలోని నేతలందరినీ కలుపుకుంటూ, అదే సమయంలో సామాన్య జనంతో మమేకమవుతూ యువనేత జరుపుతున్న యాత్ర పార్టీని మరింత పటిష్టం చేస్తోంది. ఇదే ఊపుతో ఇక మిగిలిన ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్రలో యాత్రను వడివడిగా పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇటు యువగళం పాదయాత్రతో పాటు, అటు అధినేత పర్యటనలతో ప్రచారం ఉధృతం చేయటంతో పాటు, నేతలందరూ ఎక్కడికక్కడ జనంలో తిరుగుతూ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే గత కొద్ది నెలలుగా పార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి, బాదుడే బాదుడు, భవిష్యత్‌కు గ్యారెంటీ బస్సుయాత్రలు, మహిళా శక్తి ప్రచార యాత్రలకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే. దీనికి కొనసాగింపుగా తాజా ప్రచార కార్యక్రమం సిద్ధం చేయనున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సహా అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ముఖ్యనేతలు, అనుబంధ సంఘాల నేతలు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

# జగన్ తన సీబీఐ కేసుల కోసం ప్రత్యేక హెూదా తాకట్టు!

విభజనతో ఆగమైన ఆంధ్రప్రదేశ్ పట్ల విజ్ఞతతో వ్యవహరించాల్సిన జగన్‌రెడ్డి విద్వేషం ప్రదర్శించారు. నియంతలు పాలించినా ఆంధ్రప్రదేశ్ పట్ల ఇంత కర్కసత్వం ప్రదర్శించేవారు కాదు. ప్రత్యేక హెూదాపై ఆంధ్రప్రదేశ్ ప్రజలకి దగా చేసి ప్రత్యేక హెూదాని తాకట్టు పెట్టి, రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసిన సీయం జగన్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉన్నదా? అబద్దాలు చెప్పి ప్రజల్ని మభ్యపెట్టడం జగన్ విధానంగా, రాజనీతిగా మారిందని రాష్ట్ర ప్రజలే అంటున్నారు. దారుణాతి దారుణంగా ప్రత్యేక హెూదా తేలేదని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుని తిట్టిపోసి గద్దెనెక్కిన జగన్ రెడ్డి ప్రత్యేక హెూదాపై తాను చేసిన ఘనకార్యం ఏమిటో చెప్పుకోలేని దుస్థితి. సర్వం సొత్కర్ష పరనింద తప్ప రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టింది ఏమిటి? మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయని టక్కు టమారా విద్యలతో రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నారు జగన్ రెడ్డి. కావునా రాష్ట్ర ప్రజలు తస్మాత్ జాగ్రత్త! ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.ప్రత్యేక హెూదాపై ప్రతిపక్షంలో వున్నప్పుడు అనేక విన్యాసాలు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హెూదా తేలేదని వీరావేశం ప్రదర్శించారు. హెూదాపై అవాస్తవాలు, స్కోత్కర్షకాలతో హెూరెత్తించారు. ప్రత్యేక హెూదా మన హక్కు,ఎందుకు ఇవ్వరు?ఇవ్వడం కేంద్రం భాధ్యత. హెూదా ఇవ్వకపోతే చేతులు కట్టుకుంటామా? దేబిరిస్తామా? దేబిరించే, చేతులు కట్టుకొని కూర్చునే జాతేనా తెలుగుజాతి అంటూ అనేక వేధికలపై బడాయి ప్రసంగాలతో ఉర్రూతలూగించారు. తన సుధీర్ఘ పాదయాత్ర లోనూ,ఎన్నికల ప్రచార సభల్లోనూ ఇలాంటి ప్రసంగాలతో జనాన్ని సమ్మోహన పరిచారు. అంతేకాదు 25 మంది ఎంపీలను గెలిపించండి హెూదా ఎందుకు రాదో చూస్తాను.కేంద్రం మేడలు వంచి హెూదా సాధిస్తాను.మడేమ తిప్పను,మాట తప్పను అంటూ ప్రజలను యువతను రెచ్చగొట్టారు. జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మిన ప్రజలు 22మంది ఎంపీలను గెలిపించారు. కానీ అధికారంలోకి వచ్చాక హెూదా పై చేసిన ఉద్ఘోషలన్నీ ఉత్తిత్తి వి గా మిగిలిపోయాయి.నేడు ప్రత్యేక హెూదాని గోదాలోకి నెట్టి సాకులు చెబుతున్నారు. నేడు తనకి ముఖ్యమంత్రి హెూదా దక్కింది కాబట్టి రాష్ట్రానికి హెూదా అవసరం లేదు. మాట తప్పని,మడేమ తిప్పని వంశమని పదే, పదే చెప్పుకొనే జగన్ ప్రత్యేక హెూదా విషయంలో తన కేసుల కోసం నేడు కేంద్రానికి మోకరిల్లి ప్రత్యేక హెూదాను, రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టారు. కేంద్రాన్ని హెూదా అడగడానికి, రాష్ట్రానికి నిధులు అడగడానికి నోరు రావడంలేదు. ప్రత్యేక హెూదా తెస్తానని దారుణంగా దగా చేశారు ప్రజల్ని. తన కేసులు నుంచి బయట పడటానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రయత్నం చెయ్యడం లేదు. ప్రజలు నమ్మి 22 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం నుండి ఏం సాధించారో ప్రజలకు సమాధానం చెప్పాల్సివుంది .

ప్రతిపక్షంలో వున్నప్పుడు అసలు ప్రత్యేక హెూదా తెస్తారా తేలేరా ?మీకు చేతనవుతుందా లేదా? అని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పై చిందులు వేశారు .నా ఆశ,నా శ్వాస, నా ధ్యాస హెూదా నే అన్నారు.హెూదానే రాష్ట్రానికి సంజీవిని అన్నారు. హెూదా కోసం ఎందాకైనా పోరాడుతాను అన్నారు. ఆయన చేసిన విన్యాసాలు,చేసిన రాద్దాంతం, ఆడిన జగన్నాటకం అంతా కూడా తన ముఖ్యమంత్రి హెూదా కోసమే తప్ప, రాష్ట్ర ప్రయోజనాలకోసం, ప్రజా ప్రయోజనాల కోసం కాదని నేడు రుజువైంది. నేడు పార్లమెంట్ రాజ్యసభ సభ్యులతో కలిపి వైసీపీకి 31 మంది ఎంపీలు వుండి హెూదా పై పార్లమెంటు లో కేంద్రాన్ని ఎందుకు నిలదీయడంలేదు ? హెూదా కేంద్రం ఏదో దయ తలసి పెట్టె బిక్ష కాదని, మా హక్కు అని గట్టిగా జగన్ ఎందుకు అడగడంలేదు.? నాలుగున్నరేళ్ల పాలనలో 25 సార్లు ఢిల్లీ వెళ్ళినా హెూదా ఇవ్వాలని మొక్కుబడిగా అడిగారు, తప్ప గట్టిగా అడిగిన పరిస్థితి లేదు, నీతి అయోగ్ సమావేశం లో ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిన అవశ్యకతను గురించి వివరించారు. తప్ప హెూదా పై పట్టు పట్టిన దాకలాలు లేవు.అధికారం లోకి వచ్చిన కొత్తలోనే ఢిల్లీ వెళ్లినప్పుడు కూడా ప్రత్యేక హెూదా పై ప్రశ్నిస్తే కూడా బిజెపికి పూర్తి మెజారిటీ వచ్చింది హెూదా పై అడుగుతూనే వుండటం తప్ప మనం నిలదీయ లేమని చేతులెత్తేసిన విషయం ప్రజలందరూ చూసారు. .హెూదాని వదిలి పెట్టనని అడుగుతూనే వుంటానని సాకు లుచెబుతున్నారునేడు. అడుగుతూనే వుండటం అందరికీ చేతకాదా? అడుగుతూనే వుండటం కోసమైతే హెూదా తెస్తాను అధికారం ఇవ్వమని ఎందుకు అడిగారు? చేతులు కట్టుకొను చేతల్లో చూపిస్తాను అన్నారు కదా?ఇప్పుడు చేతల్లో చూపిచాల్సిన భాధ్యత లేదా? శుష్క వాగ్దానాలతో ప్రజల్ని బురిడి కొట్టించి జగన్ అధికారంలోకి వస్తే, నమ్మి అధికారం అప్పగించిన నవ్యాంధ్రా ప్రజలు మాత్రం ఘోరంగా ఓడిపోయ్యారు.

ప్రత్యేక హెూదా వస్తే 13 జిల్లాలు ఒక్కొక్క జిల్లా మరొక హైదారాబాద్ అవుతుందని ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చారు. హెూదా వస్తే పెట్టుబడులు భారీగా వస్తాయని,ఉద్యోగాలు వస్తాయని యువతలో ఆశలు కల్పించారు. ప్రరిశ్రమలు వస్తాయని పెద్ద ఎత్తున ఉధ్యోగాలు వస్తాయని ఆశపడిన యువతనేడు దగా పడింది.హెూదా కోసం జగన్ చేసిన గారడీలు అన్నీ ఓట్ల కోసమే తప్ప యువతకోసం కాదని అర్ధం అవుతుంది. ప్రతిపక్షంలో వున్నప్పుడు హెూదా పై బస్తీ మే సవాల్ అంటూ వీరావేశం ప్రదర్శించారు. నేడు ఆ వీరావేశం ఏమైంది ?మీకు హెూదా దక్కింది కాబట్టి రాష్ట్రానికి హెూదా అవసరం లేదా? మీకు హెూదా వుంటే ఒక విధంగా, హెూదా లేకుంటే మరోవిధంగా మాట్లాడుతారా? నిజంగా ప్రతిపక్షంలో వున్నప్పుడు హెూదాపై చెప్పిన మాటలకు కట్టుబడి వుంటే హెూదా మా హక్కు అని కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ఎందుకు నిలదీయడం లేదు?నేడు చేతల్లో చూపకుండా చేతులు ఎందుకు కట్టుకొంటున్నారు? హెూదాపై గట్టిగా నిలదీస్తే మీ ఆర్థికనేరాల కేసుల విచారణ స్పీడు అవుతుందన్నభయంతో చేతులు కట్టు కుంటున్నారా? కేంద్రం మెడలు వంచి హెూదా తేవడం మాటఎలా వున్నా ప్రధాని ముందు మెడలు వంచి ఎందుకు నిలబడుతున్నారు ? హెూదా నా ఆశ,నా శ్వాస అన్న మాటల్లో నిజం వుంటే హెూదా ఇవాల్సిందే అని కేంద్రాన్ని గట్టిగా నిలదీయ్యరు?

ప్రత్యేక హెూదాపై జగన్ చెప్పినవన్నిప్రవచనాలు అన్నీ ఇన్ని కావు,నేడు హెూదా పై పోరాడగల శక్తి ఆయనలో లేదు. హెూదా కోసం ఎందా కైనా పోరాడుతాను అన్నారు కదా ?నేడు ఎందాకైనా పోరాడాల్సిన భాధ్యత మీకు లేదా?మాట తప్పను. మడేమ తిప్పను అన్న డైలాగు ప్రజల్ని మభ్యపెట్టి రాజకీయ లబ్ది పొందడానికి పనికి వచ్చింది తప్ప ప్రజలకు ప్రయోజనం చేకూర్చిందా?,హెూదాపై సాకులు చెప్పి భాధ్యత నుండి తప్పించుకొనే ప్రయత్నం చేసారు. గత ప్రభుత్వం చివరి ఏడాది అధికారాన్నిత్యాగం చేసి కేంద్రం పై వీరోచిత పోరాటం చేసింది. హెూదా కోసం కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంటులో అవిశ్వాసం పెట్టి ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన అన్యాయాన్ని జాతీయ స్థాయిలో వెలుగెత్తి చాటింది. కానీ నేడు 31మంది వైసీపీ ఎంపీలు వుండి విభజన హామీలపై పార్లమెంటులో కానీ,బయట కానీ మాట్లాడింది లేదు. సంఖ్య చూసుకొని మురిసి పోవడం తప్ప రాష్ట్రానికి కేంద్రం నుండి సాధించింది ఏమిలేదు. రాష్ట్రాన్ని జగన్ ఏం చెయ్యదలుచుకొన్నారు?విభజన చట్టంలోని అంశాలు అమలు, హామీలు నెరవేర్చకుండా కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నా సియం జగన్ తన కేసులు పరిష్కారం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు. తన ప్రయోజనాలు కాపాడుకోవడం కోసమే ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కేంద్రమంత్రులతో, ప్రధానమంత్రితో భేటీలు తప్ప రాష్ట్రానికి నిధులు రాబట్టడం కోసం కాదని అర్ధం అవుతుంది. 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హెూదా సాధిస్తానని ప్రగల్బాలు పలికి ప్రజలను మోసం చేశారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం చేస్తున్నా పట్టించుకోకుండా అధికారం కాపాడుకోవడమే లక్ష్యంగా కేంద్రానికి మోకరిల్లుతూ రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. వైసీపీకి వున్న 31మంది ఎంపీలను తన కేసుల మాఫీకే వాడుకుంటున్నారు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి ఉపయోగించడం లేదు. రాష్ట్రానికి మొండి చెయ్యి చూపినా 31 మంది ఎంపీలు వుండి నోరు తెరవకపోవడం సిగ్గు చేటు. రాష్ట్రాన్ని ఎం చెయ్యదలుచుకొన్నారో అర్ధం కావడం లేదు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ప్రత్యేక హెూదాకోసం జగన్నాటకాలు ఆడి అధికారంలోకి వచ్చాక ప్రజలను మరోసారి మోసం చేశారు. తనకి ముఖ్యమంత్రి హెూదా దక్కింది కాబట్టి రాష్ట్రానికి ప్రత్యేక అవసరంలేదనుకొంటే అంతకంటే ఘోరమైన వంచన మరొకటి వుండదు. ప్రజలు కూడా హద్దుల్లేని అబద్దాలను నమ్మి ఇటువంటి వారిని గెలిపించినంతకాలం ఇటువంటి వారు పుట్టుకొచ్చి మోసం చేస్తూనే వుంటారని ప్రజలు తెలుసుకోవాలి. ఇటువంటి జగన్మోసకారుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి.

## అల్లు అర్జున్‌కు జాతీయ అవార్డు వచ్చినందుకు నటుడిగా గర్వపడుతున్నా: బాలకృష్ణ

### ఆర్‌ఆర్‌ఆర్, ఉప్పెన చిత్ర బృందాలకు శుభాకాంక్షలు తెలియజేసిన బాలయ్య





హైదరాబాద్: తెలుగు చలన చిత్ర చరిత్రలో మొదటిసారిగా సోదరుడు అల్లుఅర్జున్‌కు జాతీయ ఉత్తమ నటునిగా అవార్డు దక్కడం నటునిగా ఎంతో గర్వపడుతున్నానని ప్రముఖ సినీనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. హైదరాబాద్‌లో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్స్టిట్యూట్, అంకాలజీ నర్సిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా రెండు రోజుల పాటు నిర్వహించనున్న అడ్వాన్స్ అంకాలజీ నర్సింగ్ సింపోజియం ప్రారంభించిన తర్వాత మీడియా అడిగిన ప్రశ్నలకు బాలకృష్ణ జవాబిస్తూ తెలుగు సినిమా సత్తా దేశ విదేశాలలో చాటామని, విదేశీయులు కూడా తెలుగు సినిమా చూసే స్థాయికి మన చలన చిత్ర పరిశ్రమ చేరుకోవడం సంతోషకరమైన అంశమన్నారు. సోదరుడు అల్లు అర్జున్‌కు ఉత్తమ జాతీయ నటుడి అవార్డు రావడం అనేది.. ఓ నటుడిగా నాకు చాలా గర్వంగా ఉంది. మా నటులందరికీ అదొక గర్వకారణం. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు 6 అవార్డులు వచ్చాయి. ఆర్‌ఆర్‌ఆర్ ఆస్కార్ అవార్డు సాధించింది. ఉప్పెన చిత్రానికీ జాతీయ అవార్డు వచ్చింది. అందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అని చెప్పారు.

## ఐపీఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు నోటీసు

న్యూఢిల్లీ: ఓబులాపురం మైనింగ్ కేసులో ఏపీ సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి శ్రీలక్ష్మిపై సీబీఐ నమోదు చేసినఅభియోగాలను తెలంగాణ హైకోర్టు గతంలో కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ అత్యున్నత న్యాయస్థానాన్ని సీబీఐ ఆశ్రయించింది. దీనికి సంబంధించి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్న సమయంలో 2007లో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీలక్ష్మి ఓబులాపురం మైనింగ్ కంపెనీకి లబ్ది కలిగించేలా గనులు కేటాయించారని సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఈ అభియోగాలను గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టివేయటంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. శ్రీలక్ష్మి ప్రస్తుతం ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

ఆధ్యాత్మికం..

## మీ జీవితం మీ చేతుల్లోనే..

కొన్ని క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రతి మనిషిలో కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. ఏమిటీ ఈ జీవితం... ఎందుకీ కష్టాలు... నాకే ఎందుకీ బాధలు... ఈ జీవిత లక్ష్యమేంటి? దాదాపు ప్రతి మనిషి ఏదో ఒక సమయంలో ఈ పరిస్థితిని ఎదుర్కొంటాడు.

ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ప్రతి మనిషి ముందుగా తానేమిటో తెలుసుకోవాలి... తన ఆత్మ స్వభావాన్ని, ఆధ్మాత్మిక స్థితిని అర్థం చేసుకోగలగాలి. జీవితమంటే కేవలం మనకు అనునిత్యం ఎదురయ్యే అనుభవాలు మాత్రమే కాదు.. వాటికి స్పందించే విధానమే అసలైన జీవితం. ఈ స్పందించే విధానం మనకు తెలియకుండానే మనలో నిత్యం పోగయ్యే గతానుభవాల ఫలితాలు, మానసిక స్థితి, గత కర్మ ఫలాలపై ఆధారపడి ఉంటుంది. దీని అర్థం ఏమంటే... నిన్నటి జీవితం వేరు, నేటి జీవితం వేరు, రేపటి జీవితం వేరని.

కనుక మన జీవితం మనచేతుల్లోనే ఉంటుంది. అది ఒక శాశ్వత స్థిర ప్రక్రియ కాదు. అనునిత్యం ఎదురయ్యే అనుభవాలను, కష్టసుఖాలను, విభిన్న పరిస్థితులను గతానుభవాలు, ఆత్మజ్ఞానం, ఆధ్యాత్మిక శక్తుల ద్వారా భిన్నంగా ఎదుర్కొంటూ, ప్రతిరోజూ ఒక కొత్త జీవితాన్ని నిర్మించుకొనే శక్తి మనచేతుల్లోనే ఉంది.

మనిషి తన గురించి తాను తెలుసుకోలేనప్పుడు జీవితంలో పలు సందర్భాల్లో భ్రమకు, క్లేశానికి గురవుతాడు. దీని పర్యవసానంగా అంతరాత్మ మరియు వాస్తవ జీవితాల పట్ల సామరస్యం కోల్పోయి అలజడికి గురవుతూ జీవితం పట్ల అసహనానికి లోనవుతాడు. దీనితో జీవితమనేది అశాంతి, అందోళనల మయమవుతుంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే ప్రతి వ్యక్తి తన స్వభావాలు, ఆత్మ, ఆధ్యాత్మిక స్థితులను గమనిస్తూ ఉన్నతస్థాయికి ఎదిగే ప్రయత్నం చేయాలి.

భారతీయ తాత్విక చింతనలో కర్మ సిద్ధాంతానికి ప్రాముఖ్యత ఉంది. గత జన్మలో చేసిన కర్మ ఫలితాలను ఈ జన్మలో అనుభవిస్తామనేది దీని సారాంశం. ఈ మేరకు వర్తమానంలో ఎదురయ్యే ప్రతి సవాలును సరైన దృక్పథంతో ధీటుగా ఎదుర్కొంటూ పరిపూర్ణ ఆత్మజ్ఞానంతో, అధ్యాత్మిక చింతనతో వ్యవహరిస్తూ ప్రస్తుత జీవితాన్ని ఒక ఉన్నత కక్ష్యలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా అంచలంచలుగా జీవితాన్ని ఒక ఉన్నత దశకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తూ కర్మ ఫల బంధం నుంచి విముక్తి పొందదానికి కృషి చేయాలి. కర్మ సిద్ధాంతాన్ని విశ్వసించనివారు కూడా నిత్యానుభవాల నేపథ్యంలో ఉన్నత జీవన విధానం కోసం కృషి చేయాలి.

ఇక జీవితమింతేలే...దీనికి పరిష్కారం లేదు.. కష్టాల నుంచి విముక్తి లేదు అన్న పరాజయ భావనతో కాకుండా ఈ జీవితం ఒక ఉన్నత అవకాశం.. నన్ను నేను సంస్కరించుకుంటూ క్రొత్త జీవితాన్ని నిర్మించుకునే శక్తి, బాధ్యత నాకున్నాయి అనే చింతనతో జీవన యానం సాగించడం ఒక ఉన్నత ధర్మం. ఇలా జీవించగలిగినప్పుడు మొదట్లో ఉదహరింపబడిన ప్రశ్నలు ఎదురుకావు. నా జీవన నిర్మాత నేనే అనే భావన కలిగి దానితో పాటే, జీవన లక్ష్యాన్ని కూడా నిర్వచించుకొని దాన్ని సులువుగా సాధించవచ్చు.

ఆధ్యాత్మికత అంటే కేవలం పంచేంద్రియాల ద్వారా అనుభవంలోకి వచ్చే వాటిని ఆస్వాదించే స్థితిని అధిగమించి, నేను, నాది అన్న భావన వీడి, ఒక విశాల విశ్వక్రమంలో తానొక అంతర్భాగమని గ్రహించి, తన శక్తులను విశ్వ జీవవాళి క్షేమం కోసం వినియోగించడం. ఈ దృక్పథం వ్యక్తులకే కాకుండా సర్వమానవాళి స్థాయిలో శాంతిసుఖాలకు దోహదం చేస్తుంది. ఈ దిశగా పయనించడమే జీవిత లక్ష్యమని తాత్వికులు వివరించారు.

### తాతకు తగ్గ మనవడిగా...

# తండ్రి ఆశయాల సారధి - నారా లోకేష్

- దగా పడిన యువతకు భరోసానిస్తూ.. ముందుకు సాగుతున్న యువనేత
- కృష్ణా జిల్లా పర్యటన విజయవంతంపై జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు హర్షం



**మచిలీపట్నం (చైతన్యరథం) :** తాతకు తగ్గ మనవడిగా... తండ్రి ఆశయాల సారథిగా... దగాపడిన యువతకు భరోసానిస్తూ... ఆంధ్ర రాష్ట్ర ప్రజలను చైతన్యవంతం చేయడానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభిస్తోందని కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా సాగుతున్న యువగళం పాదయాత్ర ఈ నెల 19వ తేది నుంచి 24వ తేది వరకు కృష్ణా జిల్లా సాగిందని, యువనేత పర్యటనకు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించిందన్నారు. కృష్ణా జిల్లా పర్యటన విజయవంతంపై నారాయణరావు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారుగా 77.5 కిలోమీటర్ల దూరం ఆరు రోజుల పాటు సాగిన యాత్రలో నారా లోకేష్ తో కలిసి అడుగులో అడుగు వేయడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. రేయి, పగలు అనే తేడా లేకుండా మహిళలు సైతం అర్ధరాత్రి సమయంలో ఎంతో ఓపికగా లోకేష్ కోసం రోడ్లపై ఎదురుచూడటం... చూస్తుంటే మరోసారి అన్న ఎన్టీఆర్ చైతన్యరథయాత్ర చేపట్టినట్లుగా అనిపిస్తోందన్నారు. మహిళలు అడుగడుగునా లోకేష్‌కి మంగళహారతులు పడుతూ స్వాగతించారని, గన్నవరంలో చేపట్టిన యువగళం బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాధాలు తెలియజేస్తున్నాను అని నారాయణావు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు పిలుపునిచ్చారు.

## నారా లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా



**మంగళగిరి (చైతన్యరథం):** మంగళగిరి పట్టణంలోని 17, 19, 20, 26 వార్డులకు నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా శుక్రవారం తాగునీటిని సరఫరా చేయించారు. తాగునీటిని సరఫరా చేసే పైపు లైన్లు మరమ్మత్తులకు గురికావడంతో గత మూడు రోజులుగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో రెండు మంచినీటి ట్యాంకర్లను పంపించి 5 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్‌ను పంపించి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్‌కు ఆయా వార్డుల నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

## పున్నవెల్లిలో పెద్ద సంఖ్యలో నమోదవుతున్న డెంగ్యూ కేసులు

- జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు
- గ్రామంలో 25 పైగా కేసులు నమోదు
- వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలి
- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



**నందిగామ (చైతన్యరథం) :** నందిగామ పట్టణం కాకాని నగర్ నందు శుక్రవారం నాడు ఉదయం పున్నవెల్లి గ్రామములో డెంగ్యూ కేసులు విస్తరిస్తున్న తరుణంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ గ్రామములో డెంగ్యూ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. వారిని పట్టించుకునే దిక్కులేరు..
డెంగ్యూ అనేది దోమల ద్వారా వ్యాపించే వైరల్ వ్యాధి. బాధితుల్లో తీవ్రమైన జ్వరం ఉంటుందని, దీంతోపాటు తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడడం ఈ వ్యాధి లక్షణాలన్నారు. నది ఒడ్డునా ఉన్న కనీసం త్రాగునీరు కూడా అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు.
గ్రామములో 25 పైగా కేసులు, ఒకే కుటుంబంలో అరుగురు డెంగ్యూ జ్వరాలతో బాధపడుతుంటే కనీస వైద్య సదుపాయాలు కూడా అందించలేని పాలకుల చేతకానితనం నిజంగా శోచనీయమని ఆమె అన్నారు. ఇప్పటివరకు గ్రామంలో ఎక్కడ కూడా లేని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించిన దాఖలాలు లేవన్నారు.
వెంటనే జిల్లా అధికారులు స్పందించి గ్రామములో ఎక్కడికక్కడ వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్థులకు వైద్యసేవలు అందించాలని ఆమె అన్నారు. రోజు పారిశుధ్యం పనులు వేగవంతం చేసి గ్రామములో డెంగ్యూ కేసులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలి. స్థానికులకు త్రాగునీరు అందించే విధంగా పనులను ప్రారంభించాలి.
తక్షణమే పున్నవెల్లి గ్రామములో వైద్యుల బృందం టీంలుగా ఏర్పడి డెంగ్యూ జ్వరాలు ప్రబలిన వారికీ మెరుగైన వైద్యం అందించాలని ఆమె కోరారు. డెంగ్యూ కేసులు వ్యాప్తి చెందకుండా నివారణ మార్గాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరచాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేస్తున్నాను.

## చౌకిచర్ల గ్రామంలో వైకాపా నుండి టీడీపీలో చేరిన 20 కుటుంబాలు



**విడవలూరు (చైతన్యరథం) :** మండలం చౌకిచర్ల పంచాయితీ నుండి మాజీ సర్పంచ్ టీడీపీ నాయకులు సమాధి శ్రీనివాసులు నాయకత్వంలో కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి గారి అధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న 20 కుటుం బాలు వైకాపా నీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరినారు. సీనియర్ నాయకులు ఈదూరు సురేష్, వార్డ్ మెంబర్ అరవి విజయమ్మ,వినీత్,నరసింహ, వెంకయ్య తదితరులు వారి అనుచరులతో టీడీపీ పార్టీలో చేరారు.
ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,జిల్లా రైతు అధికార ప్రతినిధి మాతూరు శ్రీనివాసులు రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు చెముకుల శ్రీనివాసులు,పోలిరెడ్డి అశోక్ రెడ్డి, రామలింగారెడ్డి, గర్తోటి శీనయ్య, నారాయణ, అంకయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మండల్ పోరాట స్ఫూర్తితో వైసీపీని గద్దె దించాలి

- బీసీలకు చట్ట సభల్లో 34శాతం రిజర్వేషన్లు సాధిస్తే, వైసీపీ వాటిని 24 శాతానికి కోత విధించింది
- గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ పిలుపు




**గుంటూరు (చైతన్యరథం):** బలహీన వర్గాల మనోభావాలను దెబ్బతీసే విధంగా, వారిని అణదొక్కే విధంగా వైసీపీ ప్రభుత్వం తీరు ఉందని, గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేముల కొండ శ్రీనివాస్ అన్నారు. బిపి మండల్ లాంటి ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే బీసీలకు చట్ట సభల్లో 34% రిజర్వేషన్లు సాధించడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఏపీలో బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి కోత విధించారని మండిపడ్డారు. శుక్రవారం వెనుక బడిన వర్గాల ఆరాధ్యుడు బిపి మండల్ జయంతి సందర్భంగా ఇన్నర్ రింగ్ రోడ్డులోని మండల్ విగ్రహానికి జిల్లా బీసీ విభాగం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీల రక్షణ కోసం బిపి మండల్ ఎన్నో పోరాటాలు చేశారని, టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం అమలు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. బిపి మండల్ ఆశయాలు అమలు కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ రెడ్డి చేస్తున్న నీతి మాలిన, బడుగు బలహీన వర్గాల వ్యతిరేక చర్యలకు అడ్డుకట్ట వేయాలంటే బీసీలందరు ఏకమై వైసీపీ ప్రభుత్వానికి సమాధి కట్టాలని వేములకొండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బిపి మండల్ కమిటీ అధ్యక్షులు అలా వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర బిసి విభాగం అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, టీడీపీ జిల్లా బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి వంగర ఏడుకొండలు, టీడీపీ జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి తోట శివరాం ప్రసాద్, బిసి నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్, అలా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ టీడీపీ నాయకులు, రైతుల ధర్నా



**ఆత్మకూరు (చైతన్యరథం) :** సబ్ డివిజన్ పరిధిలో అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ.. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆత్మకూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు, తెదేపా నాయకులు ధర్నా నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల్లో మండలంలో పంటలు ఎండిపోతున్నాయని, బోర్లు మరియు బావుల ద్వారా సాగు నీటి కోసం సరైన విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
టీడీపీ నేతలు, రైతుల ధర్నాతో దిగివచ్చిన విద్యుత్ శాఖ అధికారులు పగటి పూటనే విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల పక్షాన అండగా నిలిచిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి, సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## పులిగడ్డలో రైతు పోరుబాటకు తరలిన టీడీపీ శ్రేణులు

**కోడూరు (చైతన్యరథం) :** మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పులిగడ్డలో జరిగే రైతు పోరుబాటకు భారీ ర్యాలీగా వందల మంది టీడీపీ కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు దివిసీమ రైతాంగం ఎదు ర్కొంటున్న ప్రధాన సమస్యలపై శుక్రవారం మధ్యాహ్నం పులిగడ్డ అక్విడెక్ట్ ప్రక్కన వున్న రహదారిపై జరిగే సామూహిక సత్యాగ్రహ దీక్షకు కోడూరు మండలం నుంచి పెద్ద సంఖ్యలో ర్యాలీగా తరలి వచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గం లోని రైతుల శ్రేయస్సు కోసం,మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌చే పట్టిన సత్యాగ్రహ దీక్షకు రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## స్వార్థం కోసం కొడాలి నాని, వంశీ ఏమైనా చేయగలరు

- ఓటమి భయం వైసీపీ నేతల మొహాల్లో స్పష్టంగా కనిపిస్తోంది
- వైసీపీ నేతలపై విరుచుకుపడ్డ టీడీపీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



## రూ.13 కోట్ల ఎంపీ నిధులతో
# తాగునీటి ట్యాంకర్లు అందజేసిన కేశినేని నాని

- దేశంలోనే ఎక్కడా లేని విధంగా అధికంగా నిధులు ఖర్చు చేస్తున్నానని వెల్లడి
- ఓట్ల తొలగింపుపై సీఈసీకి ఫిర్యాదు చేస్తున్నా: విజయవాడ ఎంపీ



## సొల్లు చెప్పడంలో కొడాలి నానిను
# మించిన వాడు రాజకీయాల్లో లేడు

- గంజాయి మత్తులో పిచ్చివాగుడు వాగుతున్నారు
- టీడీపీ నేత వెనిగండ్ల రాము మండిపాటు



## బీసీల పితామహుడు బిపి మండల్

- గుంటూరులో నివాళులర్పించిన టీడీపీ నేతలు



## విద్యార్థుల ద్రోహి జగన్మోహన్‌రెడ్డి



## అధ్వానంగా తయారైన అల్లూరు రహదారి

- సెల్ఫీ ఛాలెంజ్ చేసిన కొవ్వూరు ఇంచార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



## ఓటర్లను కావాలని తొలగించే యత్నం చేస్తున్నారు : వర్మ



# రాబోయే రోజుల్లో కృష్ణా డెల్టాకు తీవ్ర సాగునీటి సంక్షోభం

- రైతులు సంఘటితంగా పోరాడకుంటే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదంలో కృష్ణాడెల్టా మనుగడ
- రైతు పోరుబాట కార్యక్రమంలో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ (చైతన్యరథం) : రాబోయే రోజుల్లో కృష్ణాడెల్టాకు తీవ్ర సాగునీటి సంక్షోభం తలెత్తే పరిస్థితులు కనిపిస్తున్నాయని, రైతులు సంఘటితంగా పోరాటం చేయకుంటే కృష్ణాడెల్టా మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఏర్పడుతుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. [illegible]

### నాడు ఏర్పాటు చేసిన పట్టిసీమే నేడు దిక్కయింది

[illegible]

### రైతాంగం సమస్యలతో అల్లాడుతుంటే విమర్శలతో కాలం గడుపుతారా

[illegible]

### దివి సీమవాసి నిర్వాహణ పట్ల ఇంత అశ్రద్ధ.. నిప్పులు చెరిగిన మండలి

[illegible]

# ఆయకట్టు వెలవెల..
# అన్నదాతలు విలవిల

- హెచ్ఎల్‌సీ దుస్థితిపై కాలవ ఆందోళన
- ఎస్.ఇ రాజశేఖర్‌ను కలిసి పరిస్థితి వివరించిన కాలవ శ్రీనివాసులు



అనంతపురం (చైతన్యరథం) : అనంతపురం జిల్లాకు ప్రాణాధారమైన తుంగభద్ర ఎగువ కాలువ ఆయకట్టు [illegible]

# డ్రగ్స్ వ్యాపారానికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ నేత ముస్తఫా



- గుంటూరును డ్రగ్స్ కు వ్యాపార కేంద్రంగా మార్చేశారు
- మండిపడ్డ తెలుగుయువత నేతలు

గుంటూరు (చైతన్యరథం): డ్రగ్స్ వ్యాపారానికి గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే కుటుంబం కేరాఫ్ అడ్రస్‌గా మారారని, [illegible]



రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలం కేంద్రంలో [illegible]

